

కడియం శ్రీహరి చరిత్రహీనుడు..
రాజీనామా చేయాలి

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



ఈ విధంగా మాట్లాడడం జగన్
దిగజారుడుతనానికి నిదర్శనం

సంపుటి : 03 సంచిక : 306 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 20-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ‘ఒక్క రోజు అప్పుతో ఒక మెడికల్ కాలేజ్ పూర్తి చేయొచ్చు’

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వెనుక పెద్ద స్కాం దాగి ఉంది**

కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మారుస్తుందని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ నేత సీదిరి అప్పలరాజు ద్వజమెత్తారు.

కూటమి ప్రభుత్వ కేవలం 18 నెలల కాలంలోనే రూ.2.70లక్షల కోట్ల అప్పులు చేసిందని, సరాసరిన రోజుకు రూ. 550 కోట్లు అప్పు ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు



కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మారుస్తుందని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ నేత సీదిరి అప్పలరాజు ద్వజమెత్తారు. మిగతా 2లో

## భూ వివాదాల్లో టీడీపీ, జనసేన బీజేపీలు తలదూర్చారు.

**విలువైన భూముల స్వాహాకు యత్నం**

హైదరాబాద్‌లో అక్రమాలు చేసిన ముఠాలు ఉత్తరాంధ్రలో మకాం వేశాయి

కొందరు రాజకీయ నేతల వత్తాసు

భూ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపండి. భూ వివాదాల్లో తలదూర్చే వారు ఎవరైనా, ఎంతటి వ్యక్తులైనా వదిలిపెట్టేది లేదు.

అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టి జైల్లో వేస్తాం. ఈ విషయంలో కలెక్టర్, ఎస్పీలు పక్కాగా ఉండాలి.



భూ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపండి. భూ వివాదాల్లో తలదూర్చే వారు ఎవరైనా, ఎంతటి వ్యక్తులైనా వదిలిపెట్టేది లేదు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టి జైల్లో వేస్తాం. మిగతా 2లో

## ప్రజాస్వామ్యం కళ్లముందే హత్యకు గురవుతోంది



❄తెలంగాణలో ప్రజాస్వామ్యం కళ్లముందే హత్యకు గురవుతోందని కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

❄పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లు కొట్టివేయడంతో వారు ఎలాంటి శిక్ష లేకుండా తప్పించుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

❄బండి సంజయ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

తెలంగాణలో ప్రజాస్వామ్యం కళ్లముందే హత్యకు గురవుతోందని కేంద్ర మంత్రి, మిగతా 2లో

## బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించను

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు

సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో సీఎం రేవంత్‌రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని.. కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలను ప్రజలు ఇచ్చారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలం మల్కాపూర్, కోనైపల్లి, నర్సంపల్లి గ్రామాల్లో గెలిచిన సర్పంచులు, అచ్చంపేట నియోజకవర్గం, సీఎం రేవంత్‌రెడ్డి సొంత మండలం వంగూరులో 10 గ్రామ పంచాయతీల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ సర్పంచులు హైదరాబాద్‌లో హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు.



సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో సీఎం రేవంత్‌రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని.. కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలను ప్రజలు ఇచ్చారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలం మల్కాపూర్, కోనైపల్లి, నర్సంపల్లి గ్రామాల్లో గెలిచిన సర్పంచులు, అచ్చంపేట నియోజకవర్గం, మిగతా 2లో

## ఇకనైనా అహంకారం తగ్గించుకోండి

**కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరు..**

**ఆయనతో ప్రయోజనం లేదని గజ్వేల్ ప్రజలకు అర్థమైంది**

**2029 ఎన్నికల్లోనూ ఇవే పునరావృతమవుతాయి**

**కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదు**

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చాయన్న ముఖ్యమంత్రి

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరని, అందుకే ఆయనతో ఎలాంటి ప్రయోజనం లేదని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని ఆయన అన్నారు.

12 వేలకు పైగా గ్రామపంచాయతీల్లో 7,500కు పైగా కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు.

కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని ఆయన విమర్శించారు.

హరీశ్ రావు నాయకత్వం మార్చాలని చూస్తున్నారని, అందుకే కేటీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ గురించి ఆలోచించడం లేదని అన్నారు.

స్పీకర్ నిర్ణయాలు నచ్చకపోతే కోర్టులు ఉన్నాయని, అక్కడికి వెళ్లవచ్చని సూచించారు.

కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో మూడు రోజులు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు.



స్పీకర్ నిర్ణయాలు నచ్చకపోతే కోర్టులు ఉన్నాయని, అక్కడికి వెళ్లవచ్చని సూచించారు. కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో మూడు రోజులు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు.

కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరని, అందుకే ఆయనతో ఎలాంటి ప్రయోజనం లేదని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత అత్యధిక స్థానాలు ఇచ్చారని మిగతా 2లో

## మోదీ, రాజ్‌నాథ్, ప్రియాంక కలిసి ఫోటో.. టీ పార్టీలో సరదా ముచ్చట్లు



❊పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య జరిగాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు

పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు మిగతా 2లో

## పేదరికం మాయమవుతుంది.. అందరికీ అధిక ఆదాయం వస్తుంది

భవిష్యత్తులో డబ్బు ఆదా చేసుకోవాల్సిన అవసరం ఉండదన్న మస్క్

ఏఐ రాకతో అందరికీ అధిక ఆదాయం లభిస్తుందని వ్యాఖ్య

‘ట్రంప్ అకౌంట్స్’ పథకంపై స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు



ప్రపంచ కుబేరుడు, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ప్రజలు డబ్బు ఆదా చేసుకోవాల్సిన అవసరమే ఉండదని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో ‘యూనివర్సల్ హై ఇన్‌కమ్’ (అందరికీ అధిక ఆదాయం) అందుబాటులోకి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. మిగతా 2లో

## ఆ ‘పదం’ అంటే నాకు చాలా ఇష్టం

తన గురించి తానే కాస్త అతిగా గొప్పలు చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పొగిడేసుకున్నారు.

తనను తాను ప్రశంసించుకుంటూ 10 నెలల్లో 8 యుద్ధాలను ఆపేశానని.. ఇందుకు ప్రధాన కారణం టారిఫ్‌లేనంటూ వ్యాఖ్యానించారు.



తన గురించి తానే కాస్త అతిగా గొప్పలు చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పొగిడేసుకున్నారు. తనను తాను ప్రశంసించుకుంటూ 10 నెలల్లో 8 యుద్ధాలను ఆపేశానని.. మిగతా 2లో

## మీరు నీతులు చెప్పడమా?



- ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై రగడ
- మీరు నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని షర్మిలపై మాధవ్ విమర్శ
- ఉపాధి హామీలో నకిలీ ఖాతాలతో గాంధీ ఆశయాలను చంపేశారని ఆరోపణ
- పథకాలకు ఒకే కుటుంబం పేర్లు పెట్టి దేశాన్ని ధారాదత్తం చేశారని ఫైర్
- మోదీ ప్రభుత్వం పనిదినాలు పెంచి, సకాలంలో జీతాలిస్తోందని వెల్లడి మిగతా 2లో

## కష్ట కాలంలో ఇచ్చిన మద్దతు జీవితాంతం గుర్తుంటుంది

**నన్నయ వర్సిటీ నూతన భవనాల ప్రారంభం**

**ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

**ఎన్నికల కన్నా ఇంట్లో పోటీనే కష్టం**

ఇటీవలే పురస్కారాలు అందుకున్న భువనేశ్వరి, బ్రహ్మణి

కష్ట కాలంలో ఉన్నప్పుడు రాజమహేంద్రవరం ప్రజలు తమకు ఇచ్చిన మద్దతు జీవితాంతం గుర్తుంటుందని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు.

తూర్పు గోదావరి జిల్లాలో ఆయన పర్యటించారు. రాజమంత్రి విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం లభించింది.

బూరుగుపూడి జంక్షన్ వద్ద రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో గాడాల గ్రామంలో, లాలాచెరువు జంక్షన్ వద్ద, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్వారీ మార్కెట్ జంక్షన్ వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి, మంత్రి లోకేష్‌కు గోదావరి జిల్లాల శైలి ఆత్మీయ స్వాగతం పలికారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తన కుటుంబ సభ్యులపై చేసిన ఓ సరదా వ్యాఖ్య ఇప్పుడు సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

తన తండ్రి, తల్లి, భార్య వరుసగా ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకోవడంతో, వారితో పోటీపడటం ఏ ఎన్నికల కన్నా కష్టంగా ఉందని ఆయన చమత్కరించారు.

తన తండ్రి, తల్లి, భార్య వరుసగా ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకోవడంతో, వారితో పోటీపడటం ఏ ఎన్నికల కన్నా కష్టంగా ఉందని ఆయన చమత్కరించారు.

ప్రతిభ కళాశాల వద్ద మంత్రి లోకేశ్ విద్యార్థులతో సెల్ఫీలను దిగారు. తద్వారా తాను వారిలో ఒకడినే అనే భావనను విద్యార్థులకు కల్పించారు.



కష్ట కాలంలో ఉన్నప్పుడు రాజమహేంద్రవరం ప్రజలు తమకు ఇచ్చిన మద్దతు జీవితాంతం గుర్తుంటుందని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. మిగతా 2లో

## ‘కోటి సంతకాలు.. బాబు పతనానికి పునాదులు’



- కోటి సంతకాలు కాదు.. చంద్రబాబు పతనానికి పునాదులు” అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మండిపడ్డారు.
- వైఎస్ జగన్ మీద ఉన్న కోపంతో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయటం సరికాదన్నారు.
- విశాఖ ఉక్కును సైతం ప్రైవేటీకరణ చేస్తారా? అంటూ గోరంట్ల మాధవ్ నిలదీశారు. మిగతా 2లో

# పేదరికం మాయమవుతుంది.. అందరికీ అధిక ఆదాయం వస్తుంది

అమెరికాలో ప్రవేశపెట్టిన 'ట్రంప్ అకౌంట్స్' పథకంపై బిలియనీర్ ఇన్వెస్టర్ రే డాలియో చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ మస్క్ ఈ విధంగా పేర్కొన్నారు.ఏఐ, రోబోటిక్స్ రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పుల వల్ల పేదరికం పూర్తిగా తొలగిపోతుందని, సంప్రదాయ ఉద్యోగాల అవసరం కూడా తగ్గుతుందని మస్క్ చాలాకాలంగా చెబుతున్నారు. ఇదే విషయాన్ని పునరుద్ఘాటిస్తూ, "భవిష్యత్తులో పేదరికం అనేదే ఉండదు. కాబట్టి డబ్బు ఆదా చేయాల్సిన అవసరం రాదు. అందరికీ అధిక ఆదాయం ఉంటుంది" అని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఉత్పాదకత విపరీతంగా పెరిగితే, గాలి మాదిరిగానే డబ్బే అసంబద్ధంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అయితే, మస్క్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 600 బిలియన్ డాలర్ల సంపద కలిగిన వ్యక్తి, ఇతరులకు డబ్బు దాచుకోవద్దని సలహా ఇవ్వడం విడ్డూరంగా ఉందని పలువురు నెటిజన్లు ఎద్దేవా చేస్తున్నారు. "అన్నీ ఉచితంగా లభిస్తే, వస్తువులను ఉత్పత్తి చేయడానికి ఎవరికి ప్రోత్సాహం ఉంటుంది?" అని ఒకరు ప్రశ్నించగా, "అందరికీ ఆదాయం వచ్చినా, 'అధిక ఆదాయం' అనే నిర్వచనం ఎప్పటికప్పుడు మారుతూనే ఉంటుంది" అని మరొకరు అభిప్రాయపడ్డారు.ఇటీవలే ఎలాన్ మస్క్ సంపద 600 బిలియన్ డాలర్ల మైలురాయిని దాటినట్లు ఫోర్బ్స్ ప్రకటించింది. ఈ ఘనత సాధించిన తొలి వ్యక్తి ఆయనే కావడం గమనార్హం. తన స్పేస్‌ఎక్స్ స్టార్టప్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరవచ్చన్న నివేదికల నేపథ్యంలో ఆయన సంపద గణనీయంగా పెరిగింది.

ఏమిటీ 'ట్రంప్ అకౌంట్స్'?

'ట్రంప్ అకౌంట్స్' అనేది అమెరికాలో కొత్తగా ప్రవేశపెట్టిన ఒక ఫెడరల్ పథకం. దీని కింద, కొత్తగా పుట్టిన పిల్లల పేరుపై తల్లిదండ్రులు ఖాతా తెరిస్తే, ప్రభుత్వం ఒకేసారి %వి%1,000 జమ చేస్తుంది. ఈ మొత్తాన్ని స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టి, పిల్లలకు 18 ఏళ్లు వచ్చేసరికి ఆర్థికంగా భరోసా కల్పించడం దీని లక్ష్యం.

# ఆ 'పదం' అంటే నాకు చాలా ఇష్టం

ఇందుకు ప్రధాన కారణం టారిఫ్‌లేనంటూ వ్యాఖ్యానించారు. తాజాగా అమెరికా ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇంగ్లీష్ భాషలో తనకు అత్యంత ఇష్టమైన పదం 'టారిఫ్స్' అంటూ చెప్పుకొచ్చారు.మరోవైపు మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై విమర్శలు గుప్పించారు. తనకు గందరగోళ పరిస్థితి వదిలి వెళ్లారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తాను అమెరికా బలాన్ని తిరిగి నిలబెట్టానని.. 10 నెలల్లో 8 యుద్ధాలను పరిష్కరించానన్నారు. ఇరాన్ అణు ముప్పును తొలగించాను. గాజాలో యుద్ధాన్ని ముగించాను. దాదాపు 3,000 ఏళ్ల అనంతరం అక్కడ శాంతిని నెలకొల్పి.. బందీలను స్వదేశానికి తీసుకొచ్చానన్న ట్రంప్.. తన ప్రభుత్వ 2026 అజెండాను ప్రజలకు వివరించారు.కాగా, అమెరికాలోకి ప్రవేశించకుండా నిషేధించిన దేశాల జాబితాను ట్రంప్ యంత్రాంగం మరింత విస్తరించింది. మరో 20 దేశాలను తాజాగా అందులోకి చేర్చింది. అమెరికా జాతీయ భద్రత, ప్రజల భద్రత ప్రయోజనాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. సంబంధిత ఉత్తర్వులపై అధ్యక్షుడు మంగళవారం సంతకం చేశారు.బుర్కినా ఫాసో, మాలీ, నైగర్, దక్షిణ సుడాన్, సిరియాపై పూర్తి ఆంక్షలు, అమెరికాలోకి ప్రవేశంపై నిషేధం విధించారు. మరో 15 దేశాలైన అంగోలా, ఆంటిగ్వా అండ్ బార్బుడా, బెనిన్, కోటె డి ఐవోయిర్, డొమినికా, గాబన్, ద గాంబియా, మలావీ, మార్షియానా, నైజీరియా, సెనెగల్, టాంజానియా, టోంగా, జాంబియా, జింబాబ్వే పాక్షిక నిషేధ పరిధిలోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్యం కళ్లముందే హత్యకు గురవుతోంది

బీజేపీ నేత బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లు కొట్టివేయడంతో వారు ఎలాంటి శిక్ష లేకుండా తప్పించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బండి సంజయ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. పార్టీ ఫిరాయింపులను అడ్డుకునేందుకు రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన చట్టాన్నే ఆయన కుమారుడు రాహుల్ గాంధీ పట్టించుకోలేదని బండి సంజయ్ విమర్శించారు. ఈ బిల్లు నిన్నే కాదు, గత ఏడాదే కాదు, ఏడు సంవత్సరాల ముందే రావాల్సింది, ఎందుకంటే అప్పటికే నష్టం చాలా లోతుగా జరిగింది అని రాజీవ్ గాంధీ మాటలను బండి సంజయ్ గుర్తుచేశారు. దశాబ్దాలు గడిచినా, ఆ చట్టాన్ని అమలు చేయాల్సిన సమయంలో రాహుల్ గాంధీ విఫలమయ్యారు అని పేర్కొన్నారు. ప్రజల్లో రాజ్యాంగం గురించి మాట్లాడే రాహుల్ గాంధీ, తెలంగాణలో మాత్రం దానినే హతమార్చారని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి.. జైపాల్ రెడ్డి వారసత్వం గురించి మాట్లాడటం మరింత నిస్సిగ్గుతనమని బండి సంజయ్ విమర్శించారు. జనతా పార్టీ తరఫున మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్న జైపాల్ రెడ్డి, పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్‌కు అధికారం ఇవ్వడం వల్ల అది పాలక వర్గానికి అపారమైన శక్తిని ఇస్తుంది అని అప్పుడే హెచ్చరించారని ఆయన గుర్తుచేశారు. ఆ హెచ్చరిక అక్షరాలా నేడు తెలంగాణలో నిజమైందని అన్నారు.రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తమ తమ రాజకీయ వారసత్వాలను నిలబెట్టుకోలేకపోయారని, ప్రజల ఆశలను మరింతగా ద్రోహం చేశారని బండి సంజయ్ విమర్శించారు.

## మోదీ, రాజ్‌నాథ్, ప్రియాంక కలిసి ఫోటో.. టీ పార్టీలో సరదా ముచ్చట్లు

వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య జరిగాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు.లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు.

## 'కోటి సంతకాలు.. బాబు పతనానికి పునాదులు'

కోటి సంతకాలు కాదు.. చంద్రబాబు పతనానికి పునాదులు" అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మండిపడ్డారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మీద ఉన్న కోపంతో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయటం సరికాదన్నారు. విశాఖ ఉక్కును సైతం ప్రైవేటీకరణ చేస్తారా? అంటూ గోరంట్ల మాధవ్ నిలదీశారు.భూమి, బిల్డింగ్‌లు అన్నీ ప్రభుత్వమే ఇస్తే నీ బినామీలకు దోచి పెడతారా?. వంద రూపాయలకే ఎకరం భూమి ఇస్తారా?. దీని వెనుక పెద్ద కుంభకోణం ఉంది. కాలేజీలను ప్రైవేట్ వారికి ఇచ్చి జీతాలు మాత్రం ప్రభుత్వమే ఇస్తుందంట.. ఆదాయం మాత్రం ప్రైవేట్ వారే తీసుకుంటారట.

# మీరు నీతులు చెప్పడమా?

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహాత్ముడి పేరు అడ్డుపెట్టుకుని దశాబ్దాలుగా దేశాన్ని దోచుకున్న కాంగ్రెస్ నేతలు నీతులు చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై షర్మిల చేస్తున్న విమర్శలను ఆయన గట్టిగా తిప్పికొట్టారు.ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. "ఉపాధి హామీ పథకంలో నకిలీ ఖాతాలు సృష్టించి గాంధీజీ ఆశయాలను మీరు ఆనాడే చంపేశారు. దేశంలోని పథకాలకు సర్దార్ పటేల్, సుభాష్ చంద్రబోస్, లాల్ బహదూర్ శాస్త్రి వంటి మహనీయుల పేర్లు పెట్టకుండా, కేవలం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల పేర్లు పెట్టి ఒకే కుటుంబానికి దేశాన్ని ధారాదత్తం చేశారు" అని ఆరోపించారు.ప్రధాని నరేంద్ర మోదీ గాంధీజీ ఆకాంక్షించిన 'గ్రామ స్వరాజ్యాన్ని' ఆచరణలో చూపిస్తూ కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టారని మాధవ్ పేర్కొన్నారు.

## కడియం శ్రీహరి చరిత్రహీనుడు.. రాజీనామా చేయాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన నోటీసులకు కడియం చరిత్రహీనుడిలా వివరణ ఇచ్చారని మండిపడ్డారు. ఈరోజు వరంగల్‌లో మీడియాతో మాట్లాడిన రాజయ్య... కడియం శ్రీహరి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్తున్నానని చెప్పి, ఇప్పుడు బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పడం సిగ్గుచేటు. ఏమాత్రం నైతిక విలువలున్నా కడియం శ్రీహరి వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. బీఆర్ఎస్ పార్టీకి చేసిన ద్రోహానికి ముందుగా క్షమాపణ చెప్పాలి" అని రాజయ్య డిమాండ్ చేశారు.

## ఈ విధంగా మాట్లాడడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం

వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులేస్తుంటే, ప్రగతిని అడ్డుకునేలా మాట్లాడటం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో పనిచేసిన వ్యక్తి, కాంట్రాక్టర్లను జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి సీనియర్ నేతను ఏకవచనంతో సంబోధించడం ఆయన స్థాయిని మరింత దిగజార్చుతోందని విమర్శించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు."అధికారంలోకి వస్తే.. మెడికల్ కాలేజీలను దక్కించుకున్న కాంట్రాక్టర్లను, నిర్వాహకులను రెండు నెలల్లో జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం ముఖ్యమంత్రి హోదాలో పని చేసిన వ్యక్తికి ఏమాత్రం తగదు.

# ఇకనైనా అహంకారం తగ్గించుకోండి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని ఆయన అన్నారు. 12 వేలకు పైగా గ్రామపంచాయతీల్లో 7,500కు పైగా కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు.కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని ఆయన విమర్శించారు. హరీశ్ రావు నాయకత్వం మార్చాలని చూస్తున్నారని, అందుకే కేటీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ గురించి ఆలోచించడం లేదని అన్నారు. స్పీకర్ నిర్ణయాలు నచ్చకపోతే కోర్టులు ఉన్నాయని, అక్కడికి వెళ్లవచ్చని సూచించారు. కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో మూడు రోజులు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని అన్నారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. 12,702 పంచాయతీలకు 7,527 చోట్ల కాంగ్రెస్, 808 చోట్ల కాంగ్రెస్ రెబల్స్ గెలుపొందారని వెల్లడించారు. 66 శాతం ఫలితాలు కాంగ్రెస్, రెబల్స్ సాధించారని అన్నారు.బీఆర్ఎస్, బీజేపీ ఈ ఎన్నికల్లో ఒక కూటమిగా పోటీ చేస్తే, బీఆర్ఎస్ పార్టీకి 3,511, బీజేపీకి 710 స్థానాలు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించినట్లుగా అర్థమైందని అన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగితే 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించిందని అన్నారు.ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను తాము పాటిస్తామని, ప్రతిపక్షాలకు మాత్రం ఇంకా అహంకారం తగ్గలేదని విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలు ఈ విజయానికి కారణమని అన్నారు.

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధించిందని, ఈ ఫలితాలు మా రెండేళ్ల పరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ రెండు కూటమిగా కలిసి పోటీ చేశాయని అయినా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం చూపించారన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయని, పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ప్రజాపాలనకు రెండేళ్ల సంబరాలు జరుపుకుంటున్నాం. అదే సమయంలో సర్పంచ్ ఎన్నికల్లో అద్భుత ఫలితాలు వచ్చాయన్నారు. ప్రజలు కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఆశీర్వదించారు. ఇప్పుడు సర్పంచ్ ఎన్నికల్లోనూ మాకే మద్దతు తెలిపారు. అంటే అర్బన్ తెలంగాణతో పాటు రూరల్ తెలంగాణలో ప్రజలు మాకు అండగా నిలిచారని ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయని భవిష్యత్ లో మరింత భాధ్యతతో పని చేస్తామన్నారు.

87 నియోజకవర్గాల్లో మాదే పైచేయి:

సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై వివిధ రకాల విశ్లేషణలు జరుగుతున్నాయని సీఎం అన్నారు. మొత్తం 12,702 సర్పంచ్ స్థానాల్లో 7,527 స్థానాల్లో కాంగ్రెస్, 808 స్థానాల్లో కాంగ్రెస్ రెబల్స్ గెలిచారని చెప్పారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా కలిసి 4224 స్థానాలు గెలుచుకున్నాయన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో రెబల్స్ తో కలిపి 66 శాతం కాంగ్రెస్ గెలుచుకుంటే బీఆర్ఎస్, బీజేపీ కలిపి 33 శాతం స్థానాలు గెలుచుకున్నాయన్నారు. కాంగ్రెస్ గెలిచిన అసెంబ్లీ స్థానాలతో పాటు మరో 21 నియోజకవర్గాల్లో ప్రజలు మావైపు నిలిచారన్నారు. 87 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ మెజార్టీ సాధించిందన్నారు. బీఆర్ఎస్ 6 నియోజకవర్గాల్లో మెజార్టీ స్థానాలు సాధిస్తే, ముథోల్ నియోజవర్గంలో బీజేపీ అధిక స్థానాలు గెలిచిందన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం అని చెప్పారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నామన్నారు. 94 శాసనసభ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. 87 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించింది. బీఆర్ఎస్ 3511 పంచాయతీలు, బీజేపీ 710 పంచాయతీలు గెలిచిందన్నారు.సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్రం చూస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. నరేగా పేరు మార్చడమే కాకుండా విధానాలు మార్చి పేదలకు ఈ పథకం అందకుండా చేయాలని కక్ష, కుట్ర కేంద్ర ప్రభుత్వంలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కోర్టు చీవాట్లు పెట్టినా సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమ కేసుల విషయంలో మారకపోవడం కళ్లతో చూస్తున్నామన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలబడ్డారన్నారు. భవిష్యత్ లో ఇంకా బాధ్యతతో, మరింత బలంగా పని చేస్తామన్నారు.

# కష్ట కాలంలో ఇచ్చిన మద్దతు జీవితాంతం గుర్తుంటుంది

తూర్పు గోదావరి జిల్లాలో ఆయన పర్యటించారు. రాజమంత్రి విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం లభించింది. బూరుగుపూడి జంక్షన్ వద్ద రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో గాడాల గ్రామంలో, లాలాచెరువు జంక్షన్ వద్ద, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్వారీ మార్కెట్ జంక్షన్ వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి, మంత్రి లోకేష్‌కు గోదావరి జిల్లాల శైలి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతిభ కళాశాల వద్ద మంత్రి లోకేశ్ విద్యార్థులతో సెల్ఫీలను దిగారు. తద్వారా తాను వారిలో ఒకడినే అనే భావనను విద్యార్థులకు కల్పించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎక్స్ వేదికగా భావోద్వేగమైన పోస్ట్ చేశారు మంత్రి లోకేశ్. గోదావరి ప్రజలతో తనకున్న అనుబంధాన్ని, వారి పట్ల తనకున్న అభిమానాన్ని పంచుకున్నారు. గోదావరి ఎంత స్వచ్ఛంగా ఉంటుందో తూర్పు గోదావరి జిల్లా ప్రజలు కూడా అంతే స్వచ్ఛంగా ఉంటారన్నారు. వారు చూపించే మమకారం, వెటకారం ఎప్పటికీ మర్చిపోలేనని పేర్కొన్నారు. అక్కడ ఎప్పుడు పర్యటించినా సొంత ఊరికి వెళ్లిన అనుభూతి కలుగుతుందని భావోద్వేగానికి గురయ్యారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వెళ్లిన తనకు స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారన్నారు. వారు చూపించిన ప్రేమ, ఆప్యాయతకు కృతజ్ఞతలను తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తన కుటుంబ సభ్యులపై చేసిన ఓ సరదా వ్యాఖ్య ఇప్పుడు సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తన తండ్రి, తల్లి, భార్య వరుసగా ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకోవడంతో, వారితో పోటీపడటం ఏ ఎన్నికల కన్నా కష్టంగా ఉందని ఆయన చమత్కరించారు.వివరాల్లోకి వెళితే, ముఖ్యమంత్రి చంద్రబాబుకు 'ఎకనామిక్ టైమ్స్' పత్రిక ప్రతిష్ఠాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్-2025' పురస్కారాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో లోకేశ్ స్పందిస్తూ, "నాన్న 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు గెలుచుకున్నారు. అమ్మ 'గోల్డెన్ పీకాక్' అవార్డును ఇంటికి తీసుకొచ్చారు. నా భార్య దేశంలోనే 'అత్యంత శక్తిమంతమైన వ్యాపారవేత్తల్లో' ఒకరిగా నిలిచారు. ఈ కుటుంబంతో పోటీ పడటం ఏ ఎన్నికల కన్నా కష్టమని నేను తెలుసుకుంటున్నాను!" అని తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు.ఇటీవలే లోకేశ్ మాతృమూర్తి నారా భువనేశ్వరి లండన్‌లో జరిగిన కార్యక్రమంలో 'గోల్డెన్ పీకాక్' అవార్డును స్వీకరించారు. అదేవిధంగా, ఆయన అర్ధాంగి నారా బ్రాహ్మణి 'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' పురస్కారాన్ని అందుకున్నారు. ఇప్పుడు చంద్రబాబుకు కూడా అరుదైన గౌరవం దక్కడంతో, నారా లోకేశ్ చేసిన ఈ ఫన్నీ కామెంట్ ప్రాధాన్యత సంతరించుకుంది. కుటుంబ సభ్యుల విజయాలను ఉటంకిస్తూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి.ఏపీ మంత్రి నారా లోకేష్ తన కుటుంబ సభ్యులకు వరుసగా అవార్డులు రావడంపై ఆసక్తికర ట్వీట్ చేశారు. "నాన్నగారు 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్నారు.అమ్మగారు 'గోల్డెన్ పీకాక్' అవార్డును సొంతం చేసుకున్నారు. భార్య భారతదేశంలోని 'బిజినెస్‌లో అత్యంత శక్తివంతమైన మహిళల' జాబితాలో చోటు దక్కించుకుంది. ఎన్నికల్లో ప్రత్యర్థులతో పోటీ చేయడం కంటే, కుటుంబ సభ్యులతోనే పోటీ పడటం కష్టంగా ఉంది" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. కుటుంబ సభ్యులు సాధించిన విజయాలపై గర్వంగా ఉందని, వారు సాధిస్తున్న గుర్తింపులు తనకు మరింత ప్రేరణనిస్తున్నాయని లోకేష్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ విద్యార్థులతో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారితో సరదాగా కాసేపు ముచ్చటించారు. అనంతరం మాట్లాడుతూ.. యువత, చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలని కోరారు. రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో తనను ఎంతోమంది ట్రోల్స్ చేశారని.. సోషల్ మీడియా వేదికగా తనపై మీమ్స్ కూడా వైరల్ చేశారని గుర్తుచేశారు. కానీ నేను ఏదీ పట్టించుకోకుండా.. ముందుకు వెళ్లాను.

# 'ఒక్క రోజు అప్పుతో ఒక మెడికల్ కాలేజ్ పూర్తి చేయొచ్చు'

కూటమి ప్రభుత్వ కేవలం 18 నెలల కాలంలోనే రూ.2.70లక్షల కోట్ల అప్పులు చేసిందని, సరాసరిన రోజుకు రూ. 550 కోట్లు అప్పు ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. ఈరోజు (శుక్రవారం, డిసెంబర్ 19వ తేదీ) ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేసే ఒక్క రోజు అప్పుతో ఒక మెడికల్ కాలేజ్ పూర్తి చేయొచ్చన్నారు.ఇటీవల జరిపిన ఒక గంట యోగా కార్యక్రమం కోసం రూ. 330 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. అమరావతిలో తాత్కాలిక భవనాల పేరుతో ఇదివరకే రూ.వేల కోట్లు దుబారా చేయగా ఇప్పుడు మళ్లీ వేల కోట్లతో కొత్త నిర్మాణాలు చేపడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను జనం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం తమను వెన్నుపోటు పొడిచిందని జనమంతా ఆగ్రహంతో ఉన్నారని ఇచ్చిన హామీలు కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని జనానికి అర్థం అయిందని తెలిపారు.అందుకే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ పార్టీ కోటి సంతకాల కార్యక్రమం చేపడితే ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతాకాలు చేశారని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వెనుక పెద్ద స్కాం దాగి ఉందని మాజీ మంత్రి అప్పల్రాజు పేర్కొన్నారు. భూమి ప్రభుత్వానిది ఆదాయం మాత్రం ప్రైవేట్‌వారికా? అని మాజీ మంత్రి ప్రశ్నించారు. రెండేళ్ల జీతాలు ప్రభుత్వమే చెల్లించాలా ఆ జీతాల సొమ్ముతో మరో రెండు వైద్యకళాశాలలు కట్టవచ్చని తెలిపారు.108, 104లను అనర్హులకు కట్టబెట్టిన వైనంపై విచారణ జరిపిస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని చూశారని తెలిపారు..అందుకోసమే కరోనా సమయంలోనూ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారన్నారు. కానీ చంద్రబాబు మాత్రం ప్రజలకు వైద్యం అందకుండా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేపడుతున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఖచ్చితంగా ప్రైవేటీకరణను రద్దు చేసి తీరాతం అని మాజీ మంత్రి సీదిరి అప్పల్రాజు తెల్చిచేప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు రౌడీయిజాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు.. పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారని పరిశ్రమలపై దాడులు చేసి మూసివేసేలా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులు చూసి ఎవరూ పెట్టుబడులు పెట్టడానికి ముందుకురావడం లేదని తెలిపారు. సనాతనవాదని అని గొప్పలు చెప్పుకుతిరిగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున గోమాంసం దొరికితే ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. పరకామణి విషయంలో కోర్టు పరిధిలో సెటిల్మెంట్ జరిగితే దాన్ని కూడా రాజకీయం చేయటం ఆయన సంకుచిత బుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఇరుదేశాలు సంతకాలు చేశాయి. ఫలితంగా 98 శాతానికిపైగా భారతీయ ఉత్పత్తులపై ఒమన్‌లో సుంకాలు సున్నాకు చేరుకోనున్నాయి. ఎలాంటి సుంకాలు లేకుండానే భారతీయ వస్త్రాలు, వ్యవసాయ, తోలు సహా పలు ఉత్పత్తులను ఒమన్‌లో విక్రయించుకోవచ్చు. అదేసమయంలో ఒమన్ నుంచి దిగుమతి అయ్యే ఖర్జూరం, మార్బుల్స్, పెట్రో కెమికల్స్ సహా పలు ఉత్పత్తులపై సుంకాలను భారత్ తగ్గించనుంది. ఈ ఒప్పందం వచ్చే ఏడాది తొలి త్రైమాసికంలో అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ప్రభుత్వం ఏకంగా 50 శాతం సుంకాలు వసూలు చేస్తున్న నేపథ్యంలో ఒమన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం సానుకూల పరిణామం అని నిపుణులు చెబుతున్నారు. ఒమన్ రాజధాని మస్కట్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో ఎఫ్‌టీఏపై భారత వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఒమన్ వాణిజ్య మంత్రి ఖాయిస్ బిన్ మొహమ్మద్ అల్ యూసుఫ్ సంతకాలు చేశారు. దీన్ని అధికారికంగా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం(సెపా)గా పిలుస్తున్నారు.

# భూ వివాదాల్లో టీడీపీ, జనసేన బీజేపీలు తలదూర్చారు.

ఈ విషయంలో కలెక్టర్, ఎస్పీలు పక్కాగా ఉండాలి. అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం సహా ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల కలెక్టర్లు భూ వివాదాలపై అప్రమత్తంగా ఉండాలి.రాష్ట్రంలో వివిధ ప్రాంతాలతో పాటు గతంలో హైదరాబాద్‌లో ప్రజల విలువైన భూములను చెరపట్టిన ముఠాలు విశాఖలో దిగాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వెంటనే దృష్టిసారించి భూ మాఫియాను కట్టడి చేయాలని, విశాఖ సహా ఉత్తరాంధ్ర భూములను కాపాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ ప్రజెంటేషన్ ఇస్తున్న సమయంలో సీఎం, డిప్యూటీ సీఎం మాట్లాడారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఉత్తరాంధ్రలో భూ మాఫియా ఆగడాల గురించి పవన్ ప్రస్తావించారు. "ఉత్తరాంధ్ర జిల్లాలకు పెద్దఎత్తున పరిశ్రమలు, ఐటీ కంపెనీలు వస్తున్నాయి.వేగంగా అభివృద్ధి జరుగుతోంది. దీంతో విశాఖ, విజయనగరం వంటి జిల్లాల్లో భూములకు భారీ ధరలు పెరిగాయి. ఇక్కడి భూములను చేజిక్కించుకోవాలని భూ మాఫియా ప్రయత్నిస్తోందని ప్రజలు చెబుతున్నారు. గతంలో హైదరాబాద్‌లో భూ మాఫియా రెచ్చిపోయింది. అక్కడి ముఠాలు కొన్ని ఇప్పుడు విశాఖలో మకాం వేశాయి. భూ కబ్జాలకు ప్రయత్నిస్తున్నాయి. ఈ దశలోనే ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలి. భూ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి" అని చంద్రబాబును పవన్ కల్యాణ్ కోరినట్లు తెలిసింది. దీనిపై సీఎం స్పందించారు. భూ వివాదాలు, వ్యవహారాల్లో తాము, జనసేన, బీజేపీలు తలదూర్చవని స్పష్టత ఇచ్చారు. "భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో ఏ ఫిర్యాదు వచ్చినా వదలిపెట్టం. పాత రికార్డులను పరిశీలించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. భూ వివాదాల్లో రాజకీయ పార్టీలు, వ్యక్తులు, ప్రొఫెషన ల్ లిటిగెంట్స్ తలదూర్చినా కఠిన చర్యలు ఉండాలి" అని సీఎం స్పష్టం చేశారు. చంద్రబాబు మాట్లాడి న తర్వాత ఇదే అంశాన్ని పవన్ మరోసారి ప్రస్తావించారు. పరిశ్రమలు, ఐటీ కంపెనీలు వస్తున్న ఉత్తరాంధ్రలోని భూములపై కొందరు నేతలు కన్నేశారని చెప్పారు. వారు కొత్తగా భూ వ్యవహారాల్లో తలదూర్చి వివాదాలను సృష్టిస్తున్నార ని తెలిపారు. దీంతో అధికారులు కూడా సరిగ్గా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని, విశాఖ జోన్‌లో ఈ వ్యవహారాలు చాలా ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. భూ కబ్జా వ్యవహారాలపై కఠిన చర్యలు తీసుకొనేలా గట్టి ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారుఈ బిల్లును సూక్ష్మ పరిశీలన నిమిత్తం పార్లమెంటరీ కమిటీకి పంపాలని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేయగా.. స్పీకర్ ఓంబిర్లా నిరాకరించారు. బిల్లుపై సుదీర్ఘ చర్చ జరిగిందని, అన్నీ పార్టీలకూ చెందిన 98 మంది ఎంపీలు దీనిపై బుధవారం అర్ధరాత్రి దాకా మాట్లాడారని ఆయన గుర్తుచేశారు. కాగా.. రెండు దశాబ్దాల క్రితం యూపీఏ సర్కారు తీసుకొచ్చిన ఈ చట్టంలోని లోపాలను సవరించేందుకే ఈ బిల్లును రూపొందించామని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్‌పైన.. తాను మాట్లాడుతున్నప్పుడు పెద్దపెట్టున నినాదాలు చేస్తూ బిల్లు కాపీలను చించేస్తున్న విపక్ష ఎంపీలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహాత్ముడి ఆదర్శాలను పలుమార్లు హత్య చేసిన ఆ పార్టీ ఆయన పేరును రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే వాడుకుంటోందని దుయ్యబట్టారు. సభలో ఈ బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో విపక్ష సభ్యుల తీరు అవమానకరంగా ఉందని, వారు తమ ప్రవర్తనతో ప్రజాస్వామ్యాన్ని మూకస్వామ్యంగా, గూండాగిరీగా మార్చేశారని నిప్పులు చెరిగారు. విపక్ష సభ్యులు పేరు మార్పుపై దృష్టి సారిస్తే.. తాము అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించామన్నారు. "బిల్లుపై చర్చ సందర్భంగా వారు పేపర్లు చించారు. బల్లలపైకి ఎక్కి నిలబడ్డారు. బాపూజీయే ఉండి ఉంటే ఈ తరహా అవమానకరమైన ప్రవర్తనను అనుమతించేవారా?" అని ప్రశ్నించారు. యూపీఏ హయాంలో ఉపాధి హామీ పథకం అవినీతితో నిండిపోయిందని.. రాష్ట్రాలు ఆశించినట్టుగా నిధులను కేటాయించలేదని ఆరోపించారు.

# బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించను

సీఎం రేవంత్‌రెడ్డి సొంత మండలం వంగూరులో 10 గ్రామ పంచాయతీల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ సర్పంచులు హైదరాబాద్‌లో హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం సొంత గడ్డపై కాంగ్రెస్ ప్రలోభాలను తట్టుకొని నిలబడిన వంగూరు సర్పంచులను, అలాగే గజ్వేల్ సర్పంచులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు.మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందని.. ఇక మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరిచాయని పేర్కొన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. బీఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదని.. బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తున్నదని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని పేర్కొన్నారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని.. కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. గ్రామాలకు మంచి రోజులు వస్తాయన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు.ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు.ఆనాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు.

అఖండ భూమి
శనివారం 20-12-2025

## తెర్నేకల్ గ్రామంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



**దేవనకొండ డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ శుభసందర్భంగా 25,26 వ తేదీలలో గ్రామంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీలకు మొదటి బహుమతి 50 వేల రూపాయలు ఆలూరు శాసన సభ్యులు బుసెనే వీరుపాక్షి రెండవ బహుమతి 35 వేల రూపాయలు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి మూడవ బహుమతి 25 వేల రూపాయలు వైస్సార్సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సంయుక్త కార్యదర్శి కొత్తకాపు మధుసూదన్ రెడ్డి నాలుగవ బహుమతి 15 వేల రూపాయలు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ దాసరి లుముంబ ఐదవ బహుమతి 10 వేల రూపాయలు గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ ఆరవ బహుమతి 5 వేల రూపాయలు వైస్సార్సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ దేవనకొండ మండల ప్రెసిడెంట్ పులి నరేష్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన జట్లు 9642045942,9985002691 నంబర్లను సంప్రదించి 1000 రూపాయలు ప్రవేశ రుసుము చెలించి మీ యొక్క జట్లు పేర్లు నమోదు చేసుకోవాలని గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ తెలిపారు.

## త్వరలోనే జనసేన పార్టీ కమిటిల నియామకం

**జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి**



**శంఖవరం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీలో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ ఖాళీగా ఉన్న నియోజకవర్గాల కమిటీల నియామకాలను త్వరలోనే చేపడతామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలోని చేబ్రోలులో గల పార్టీ కార్యాలయాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యుడు మేకల కృష్ణ, విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యుడు గొర్లి నాగేశ్వరావు, ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఐటి కో ఆర్డినేటర్ ఇటంశెట్టి రాజేష్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ పార్లమెంటరీ ఎన్నికల కమిటీ సభ్యులు గౌతు లక్ష్మి, రావూరి వెంకటేశ్వరరావు, వేల్పుల నరసింహమూర్తి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి, పూల బొకేను అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో జనసేనపార్టీకి ఇన్ ఛార్జ్ గా ఎవరూ లేరని తెలిపారు. ఫలితంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, నిర్వహణ కార్యక్రమాల్లో తెలుగు దేశం పార్టీ సమన్వయం పాటించడం లేదని, కొంతమంది జనసేన నాయకులకు ప్రోటోకాల్ పాటించడం లేదని, జనసేన పార్టీకి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ఉండి ఉంటే గనుక ఇటువంటి పరిస్థితి రాదని, అన్నీ ఇన్ ఛార్జ్ చూసుకునే వారని తమ అసంతృప్తిని జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరిని కలిసిన ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ నేతలు ముక్త కంఠంతో చెప్పారు. దీనికి స్పందించిన ఆయన త్వరలోనే పార్టీలో ఖాళీగా ఉన్న నియోజకవర్గాల కమిటిలను నియమిస్తామని, ప్రోటోకాల్ విషయమై త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి, పరిస్థితులను సమన్వయం చేస్తామని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి వెల్లడించారు.

## పల్స్ పోలియో ను సద్వినియోగం చేసుకోండి

**నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది**






**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం డిసెంబర్ 21న ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగు కార్యక్రమంలో పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలు లోపు ఉన్న ప్రతి ఒక్కరిని పల్స్ పోలియో కేంద్రంలోకి తీసుకొని వెళ్లి పోలియో చుక్కలు వేయించాలని అనంతరం మిగిలిన వారికి కూడా సోమవారం మంగళవారం గృహ సందర్శన కూడా చేసి ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నాతవరం మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ముందుగానే పల్స్ పోలియో ఫిక్స్ లను ఏర్పాటు చేసి ప్రజలకు దండోరా వేసి ప్రతి గ్రామంలో పోలియో చుక్కల గురించి తెలియజేయడం జరిగిందని ఆరోగ్య కేంద్ర సిబ్బంది అన్నారు

## జొన్నగిరి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి వెంకటరామయ్య.



**తుగ్గలి డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జొన్నగిరి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి, పట్టుబడ్డ వాహనాలు ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వివిధ దశల్లో పాత కేసులు పెండింగ్లో ఉన్న వాటిని పరిశీలించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సైబర్ నేరాలు, మహిళా భద్రత, మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని, పేకాట, మట్కా ను పూర్తిగా అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో పల్లె నిద్ర కార్యక్రమాల ద్వారా ప్రజలలో నమ్మకం పెంచాలన్నారు. చోరీ కేసులు నమోదైన వెంటనే చేదించాలని, రాత్రి వేళల్లో గస్తీ,విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కేసులో పోలీసులు నిబద్ధతతో పనిచేస్తే, నేరస్తుల్లో భయం, ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని, అదే నిజమైన నేర నియంత్రణ అని, ప్రతి పోలీస్ తన బాధ్యతను శ్రద్ధగా నిర్వర్తిస్తేనే పోలీస్ శాఖ గౌరవం మరింత పెరుగుతుంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్, జొన్నగిరి ఎస్సై ఎన్ సి మల్లికార్జున, పోలీసులు పాల్గొన్నారు.

## నీలాద్రిరావుపేట గ్రామంలోవాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం





**గండేపల్లి డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామంలో ప్రతి శుక్రవారం జరుగు వాట్సాప్ గవర్నెన్స్ మన మిత్ర డోర్ టు డోర్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజనల్ అభివృద్ధి అధికారిణి శ్యామల విచ్చేసి,అధికారులతో కలిసి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నన్స్ మన మిత్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరికి ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మండల అభివృద్ధి అధికారి కర్రి హరి కృష్ణ సత్య రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలవీరేంద్ర,సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పెసా చట్టంపై శిక్షణా కార్యక్రమం






**నాతవరం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పెసా చట్టంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో మాధవనగరం, కేవీ. శరభవరం, చమ్మచింత, సరుగుడు, సుందరకోట పంచాయతీలకు చెందిన 10 పెసా గ్రామాల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఓటీలుగా బత్తుల రమేష్, చిన్నారావు, కళ్యాణ్ లు పాల్గొని పెసా చట్టంలోని నిబంధనలు, గ్రామసభల పాత్ర, ప్రజాప్రతినిధుల బాధ్యతలు, గిరిజనులకు కల్పించిన హక్కులపై వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, పెసా చట్టం గిరిజన గ్రామాల్లో నివసించే ప్రజల హక్కుల పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి ప్రజాప్రతినిధి ఈ చట్టాన్ని సమగ్రంగా అవగాహన చేసుకొని గిరిజన ప్రాంతాల అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, ఎంఇఒ%-%1 ఎస్.బ్రహ్మాజీ, ఏపిఎం ఎం.కనకరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారి, మండల పరిషత్ పరిపాలనాధికారి పోలుపర్తి పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వఆస్తిని నష్టంచేసిన వారిపై మున్సిపల్ కమిషనర్ చర్యలేవి మామూళ్ల మత్తులో తేలుతున్నారా?





**యానం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** యానాం మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరం త్యాగరాయవీధిలో కొత్తగా కడుతున్న అపార్టెంట్ యాజమాన్యం/ కాంట్రాక్టుదారుడు అపార్ట్మెంట్ ముందున్న మురికి కాలవలను మూసివేసి మురికి-కాలువల సిమెంట్ గట్లను విరగకొట్టి- ప్రభుత్వఆస్తిని నష్టం దేశారని ఆధారాలతో సహా గతంలో పలుమార్లు మున్సిపల్ కమిషనర్,ప్రాంతీయ పరిపాలనాధికారికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకుపో పోవడం వెనక అంతర్యం ఏమిటి? ఈఅధికారులు మామూళ్ల మత్తులో తేలుతున్నారా? లేక అపార్టెంట్ యాజమాన్యం మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు అనుచరుడని అపార్ట్మెంట్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి భయపడుతున్నారా? ఎన్నో ప్రజాసమస్యలకు ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి.

### అపార్ట్మెంట్ యాజమాన్యం

ఇసుకలోడులతో హెవీలారీలు మురికి కాలువల పైనుండి వెళ్లడం వలన సిమెంటు గట్టులు విరిగిపోయి కాలువలో ప్రవహించే వీరు ఎటూవెళ్లకుండా ఆగిపోవడంతో దుర్వాసనతో పాటు దోమలుచేరి ప్రజలు రోగాలబారున పడుతున్నారని, అదేవిధంగా అపార్ట్మెంట్ పక్కనే ఉన్న మహేంద్రవాడ రోడ్ లో సిమెంట్ రోడ్డును కూడా పాడుచేశారని, అపార్ట్మెంట్ కడుతున్నప్పుడు నుండి ఇదేపరిస్థితి నెలకొందని గతంలో పలుమార్లు ప్రాంతీయ పరిపాలన అధికారికి, మున్సిపల్ అధికారికి పిర్యాదులుచేసినా స్పందించకుండా చోద్యంచూస్తూ మామూళ్ల మత్తులో తేలుతున్నారా? యానాంలో ఉన్న ప్రభుత్వ అదికారులకు ప్రజాసమస్యలపై ప్రజలు-బాటసారులు-వాహనదారులు పదేపదే అధికారులకు ఫిర్యాదులు చేస్తుంటే స్పందించడం లేదంటే దానివెనుక అపార్ట్మెంట్ యాజమాన్యం/ కాంట్రాక్టుదారుడు నుండి అధికారులకు భారీమొత్తంలో వసూళ్ళ(డబ్బులు) అందుతున్నాయా? అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ప్రజాసమస్య ఇదని యానం నియోజవర్గంలో ఏ- ప్రభుత్వ అధికారికైనా ఫిర్యాదుచేస్తే స్పందించకుండా మా- డబ్బులు మాకుఇస్తే చాలు అపార్ట్మెంట్ యాజమాన్యం మీ పనులు మీరు చేసుకోండి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై మేమేమి స్పందించం అన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారా? ఇకనైనా ప్రభుత్వ అధికారులు ప్రజా-సమస్యలపై స్పందించి ప్రభుత్వం ఆస్తిని నష్టం చేసిన అపార్ట్మెంట్ యాజమాన్యం/ కాంట్రాక్టుదారునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,కొత్త ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్ ప్రభుత్వఆస్తిని నష్టం చేసినవారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.. అదేవిధంగా శుక్రవారం ఉదయం 8 సమయంలో అపార్ట్మెంట్ యాజమాన్యం అపార్ట్మెంట్ పక్కన ఉన్న మహేంద్రవాడ వీధిలో జె.సి.బి మరియు టాక్టర్లతో పబ్లిక్ రోడ్ ని మూసివేసి పాదచారులకు వాహనదారులకు ఇబ్బందులు కలిగించడంతో యానం ట్రాఫిక్ పోలీస్ అధికారి కి ప్రజలుఫిర్యాదు చేస్తే తక్షణం స్పందించిన పోలీసు అధికారి శేరు నూకరాజు పబ్లిక్ రోడ్ మూసివేసిన వారిపై ఫిర్యాదు సమాచారం ఆధారంగా చట్టంలోని సంబంధిత 285 సెక్షన్ కింద సంఘటనపై కేసు నమోదు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రజాసమస్యపై తక్షణం స్పందించిన శేరు నూకరాజును పలువురు కొనియాడారు. ఈ పోలీసు అధికారిలా యానం మున్సిపల్ కమిషనర్ మరియు ఉన్నతాధికారి ప్రభుత్వఆస్తిని నష్టం చేసినవారిపై చర్యలు తీసుకుంటే యానం ప్రభుత్వ అధికారులపై ప్రజలకు మక్కువ ఉంటాదని పలువురు ప్రజలు తెలిపారు.

# ప్రాంతీయ పరిపాలన అధికారికి డ్రైవర్ గా విధులు నిర్వహించకుండా 70వేల జీతం తీసుకుంటున్న పెనుపోతు భైరవస్వామి






**యానం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** యానం ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో 2012 నుండి నేటివరకూ సుమారు 13 సంవత్సరాలుగా పేరుకే డ్రైవర్ గా పెనుపోతు భైరవస్వామి..కాని ప్రాంతీయపరిపాలన అధికారికి నెలలో ఏ ఒక్కరోజు కూడా విధులు నిర్వహించకుండా నెలకు సుమారు 70 వేలరూపాయల ప్రభుత్వ(ప్రజల) సొమ్ము తీసుకుంటున్న పెనుపోతు భైరవ స్వామి..వివరాలలోకి వెళితే యానం ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయంలో ప్రాంతీయ పరిపాలన అధికారికి ఇద్దరు డ్రైవర్లను ప్రభుత్వం నియమించడం జరిగినది 1-పెనుపోతు భైరవస్వామి,2- ఏలూరి శివప్రసాద్, ఇరువురు డ్రైవర్లు కూడా ఒకరోజు ఒక డ్రైవరు మరుసటి రోజు రెండవడ్రైవర్ విధులు నిర్వర్తించాలి దీనికి భిన్నంగా పెనుపోతు భైరవస్వామి... ప్రస్తుత ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ. ఎస్ యానం వచ్చి సుమారు 4 నెలలు కావస్తున్నా ఈ 4 నెలల్లో సుమారు 5 సార్లుమాత్రమే ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన పెనుపోతు భైరవస్వామి అని గుసగుసలు వినిపిస్తున్నాయి.. యానాం ఏఉన్నతాధికారి వచ్చినా పెనుపోతు భైరవస్వామి అడుగు జాడల్లోనడుస్తూ,ఆ అధికారితో అనధికార పనులను చేయిస్తూ ఆసంఘటనలను సెల్ ఫోన్ లలో చిత్రీకరించి ఆఅధికారిని భయపెడుతూ కోట్లకు పడగలెత్తిన పెనుపోతు భైరవస్వామి అని బహిరంగంగా చర్చించుకుంటున్న యానం ప్రాంత ప్రజలు..ప్రతీప్రభుత్వ అధికారికి ప్రతీ 3 సంవత్సరాలకొకసారి బదిలీలు ఉంటాయని కానీ పెనుపోతు భైరవస్వామికి బదిలీలు లేక పోవడానికి కారణం పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి యానం మాజీఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు ప్రధాన అనుచరుడని మరియు వీరి ఇరువురికి బినామీ అని గుసగుస లాడుకొంటున్న యానాం ప్రజలు.... పెనుపోతు భైరవ స్వామి కుమార్తెను తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ బహదురపురలో ఉన్న మహీంద్రా యూనివర్శిటీలో మంత్రులు-ఎమ్మెల్యేలు-సినిమా నటీనటుల పిల్లలు చదివే కాలేజీలో చదివిస్తూ సంవత్సరానికి సుమారు15 లక్షల ఫీజులు చెల్లిస్తూ కుమార్తెను చదివిస్తున్నాడని చెవులు కొరుక్కుంటున్న యానాం ప్రజలు..... ఒక సాధారణ డ్రైవర్ కి ఇంత స్తోమత ఎలా?? తల్లిదండ్రులా కోటీశ్వరులా కాదు.. పెనుపోతు భైరవస్వామి యానాం నియోజకవర్గంలో పలుప్రభుత్వ కార్యాలయాలకు సుమారు 4 కార్లను అద్దెకుతిప్పుతూ నెలకు ఒక్కొక్కకారుకి సుమారు 70 వేల రూపాయల తీసుకుంటూ సొంతకారు నెంబరు గల ప్లేట్ల తో నడుపుతున్నాడు,ఈ కార్ల కనీసఆదాయం సంవత్సరానికి 30 లక్షలు ఉంటుందని అపోహలు ఉన్నాయని మరియు యానం బైపాస్ కాపుకళ్యాణ మండపానికి దగ్గరలో ఆంధ్రాస్థలములో పెనుపోతు భైరవస్వామి వ్యక్తిగత స్థలములో సుమారు 10 ఇండ్లను కట్టి ఒక్కొక్కఇండ్లను సుమారు కోటి రూపాయలకు ఇళ్లను అమ్మిన ఘనుడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే పెనుపోతు భైరవ స్వామి నిజస్వరూపం పాపాల చిట్టా రాయడానికి చిత్రగుప్తుని దగ్గర కూడా పుస్తకాలు కరువైపోతాయని యానాం మరియు పలుగ్రామాలలో బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వ సొమ్మును తింటూ ప్రాంతీయ పరిపాలన అధికారికి డ్రైవర్ గా విధులు నిర్వహించకుండా బదిలీలు లేకుండా ఉంటున్న పెనుపోతు భైరవస్వామి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు.

## తాళ్లూరు లిఫ్ట్ 52 కోట్లతో నూతన ఎంఎస్(ఐరన్) పైపుల నిర్మాణం చేయుటకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలని నారా లోకేష్ ఆహ్వానించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట, మధురపూడి డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరుల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక విమానంలో మధురపూడి చేరుకున్నారు. ఆయనకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల స్వాగతం పలికి సాల్వతో సత్కరించారు. అనంతరం పుష్కర ప్రాజెక్టు అంతర్భాగమైన తాళ్లూరు లిఫ్ట్ 52 కోట్లతో నూతన ఎంఎస్(ఐరన్) పైపుల నిర్మాణం చేయుటకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలని నారా లోకేష్ ఆహ్వానించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సాగునీరుకు నోచుకోని తాళ్లూరు లిఫ్ట్ ఆయకట్టులోని 33 వేల ఎకరాల సాగు భూమి రైతులు చాలా కష్టాలు అనుభవిస్తున్నారని గత ఎన్నికల్లో ప్రచార నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు జగ్గంపేట వచ్చిన సందర్భంలో తాళ్లూరు లిఫ్ట్ సిమెంట్ పైపుల స్థానంలో ఎమ్మెస్ ఐరన్ పైపులు నిర్మిస్తామని ఆమె అవడం ఎన్నికల్లో విజయం సాధించిన దగ్గర నుండి నేను ముఖ్యమంత్రి గారి దగ్గరికి వెళ్లి ఆ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ తెచ్చుకుని నిధులు కేటాయించుకుని క్యాబినెట్ ఆమోదం పొంది, మెగా కంపెనీ వారు టెండర్ కూడా పొందడం జరిగిందని తొందర్లోనే పనులు ప్రారంభించడానికి మంత్రివర్యులు నారా లోకేష్ ని ఆహ్వానిస్తున్నామని ఆయన అపాయింట్మెంట్ ని బట్టి డేట్ ఫిక్స్ చేసుకుని శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని నెహ్రూ తెలియజేశారు.

## ఆదరణకు నోచుకోని ఆలయాలను ఆదరిద్దాం

**పలు ఆలయాలకు పూజా సామాగ్రి పంపిణీ**

**ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్**





**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఏజెన్సీ ప్రాంతంలో నిరాదరణకు గురైన ఆలయాలలో నిత్యం దీపం పెట్టే విధంగా దాతల సహాయంతో పూజా సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల లోని దేవాలయాలకు దాతల సహాయంతో సమకూర్చిన పూజ సామగ్రిని ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాల్లో వందకు పైబడి ఆలయాల్లో అర్చకులు పనిచేస్తున్నప్పటికీ కేవలం 10, 15 మందికి మాత్రమే ప్రభుత్వం మంజూరు చేసిన డిడిఎన్ఎస్ నిధులు పడుతున్నాయి అన్నారు. దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వం చొరవ చూపి మీ ఆలయాలకు డిడిఎన్ఎస్ వర్తింప చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. నూతన ఆలయాలతో పాటు ప్రాచీన ప్రార్థన ఆలయాల పునర్నిర్మాణానికి సైతం ప్రభుత్వం నిజం మంజూరు చేసి ఆలయాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరారు.

## కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన నారా లోకేష్

**పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడంలో టిడిపి ముందుంటుంది.... జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్**



**కాకినాడ జిల్లా జగ్గంపేట, మధురపూడి డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాకినాడ జిల్లా టిడిపి పగ్గాలు చేపట్టి పార్టీని విజయ తీరాలకు నడిపించిన వ్యక్తి జ్యోతుల నవీన్ అని జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పర్యటించేందుకు ప్రత్యేక విమానంలో మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు పలువురు టిడిపి నాయకులతో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ స్వాగతం పలికారు. నారా లోకేష్ నవీన్ చూసిన వెంటనే ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ జిల్లా పగ్గాలు చేపట్టి సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం, టిడిపి విజయదుంబి మోగించేందుకు నవీన్ ఎంతో కష్టపడ్డారని ఆయన పార్టీకి చేసిన సేవలు గుర్తించే మళ్లీ ఆయనకి రెండోసారి జిల్లా టిడిపి పగ్గాలు టిడిపి అధిష్టానం అప్పగించిందని అన్నారు. రెండోసారి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు జ్యోతుల నవీన్ నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాత బస్సులతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పవా..?




**నందికొట్కూరు డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రయాణికులకు నాన్ స్టాప్ పేరుతో బూజు పట్టిన బస్సులను నందికొట్కూరు నుండి కర్నూలు నడుపుతున్న ఆర్టీసీ డిపో మేనేజర్ పై చర్య తీసుకోవాలి. సి.పి.ఐ ( ఎంఎల్). లిబరేషన్ డిమాండ్. శుక్రవారంనాడు నందికొట్కూరు ఆర్టీసీ బస్టాండ్ నుండి కర్నూలు పోవడానికి ప్రయాణికులతో పాటు సిపిఐ (ఎంఎల్) పార్టీ బృందం. కర్నూలు వెళ్లడానికి పల్లెవెలుగు బస్సులు మహిళలు అధికంగా ఉండడంతో నాన్ స్టాప్ బస్సు ఎక్కడ జరిగింది అన్నారు .ఏ పి 21.%%.0728. 12 గంటలకు. బస్సులో కర్నూల్ కు ప్రయాణించడం జరిగింది. ఇలాంటి బస్సు లాలో అధిక చార్జీలు వసూలు చేస్తున్న బస్సుల సౌకర్యంలో ప్రమాణాలను పాటించడంలో డిపో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని. ఇలాంటి బస్సులు.డిపోలో ఉండడం వలన ప్రయాణికులు ప్రయాణం చేయడం వలన రోగాలబారిన పడే ప్రమాదం ఉందన్నారు . బస్సులో నెలలకొద్దీ డిపోలో శుభ్రం చేయకపోవడం వలన అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్టీసీ అధికారుల పైన తక్షణమే పై అధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు లేకపోతే సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు బస్సులు వెళ్లకుండా ధర్నా కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు %వా%.బిబి.ఎస్ ముత్తు జాబి. నందికొట్కూరు మండల కార్యదర్శి కాటేపోగు సామన్న. జూపాడుబంగ్లా మండల కార్యదర్శి టి నరసింహులు రైతు సంఘం నాయకులు వడ్డే కృష్ణ .రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు

# పేదల వైద్యానికి కంబాల అండ ఇద్దరు బాధితులకు లక్షల రూపాయల సహాయం

**గోకవరం, డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని గల అనారోగ్యం, ప్రమాదాల కారణంగా ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న పేద కుటుంబాలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు భరోసాగా నిలిచారు. వైద్య ఖర్చులకు ఇద్దరు బాధితుల కుటుంబాలకు ఆయన చెరో లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కోరుకొండ మండలం నర్సాపురం గ్రామానికి చెందిన పెద్దపాటి శివ నాగేశ్వరావు అనే యువకుడు లివర్ తీవ్రంగా దెబ్బతిని, నోటి నుంచి రక్తస్రావంతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. పేద కుటుంబానికి చెందిన అతని తల్లిదండ్రులు భారీ వైద్య ఖర్చులను భరించలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు రాయపాటి సత్యనారాయణ, యువత కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన స్వయంగా నర్సాపురం గ్రామానికి వెళ్లి యువకుడిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి, తక్షణ సహాయంగా రూ.10 వేల నగదు అందించి, మెరుగైన వైద్య చికిత్స కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆ మేరకు శుక్రవారం కణుపూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బాధిత యువకుడి తండ్రి మల్లికార్జునరావుకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఇదే సమయంలో గోకవరం మండలం గాదెలపాలెం గ్రామానికి చెందిన కర్రి దుర్గాప్రసాద్ విజయవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, వెన్నెముక విరిగిపోయింది. అతన్ని విజయవాడ



నుంచి రాజమండ్రి రాజు న్యూరో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తల్లిదండ్రులు లేని దుర్గాప్రసాద్ పరిస్థితి విషమంగా ఉండటంతో, వైద్య ఖర్చుల భారం కుటుంబ సభ్యులను తీవ్రంగా కలవరపెట్టింది. కంబాల శ్రీనివాసరావు సేవా కార్యక్రమాల గురించి తెలిసిన బంధువులు, గ్రామస్తులు, యువత గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయానికి వెళ్లి బాధితుడి పరిస్థితిని వివరించి సహాయం కోరారు. దీనిపై స్పందించిన కంబాల శ్రీనివాసరావు వెంటనే లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. అనంతరం ఆయన ఆదేశాల మేరకు కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దేశాల నరేష్, దోసపాటి సుబ్బారావు, ధార శ్రీను రాజమండ్రి రాజు న్యూరో ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కంబాల శ్రీనివాసరావు తరఫున లక్ష రూపాయల ఆర్థిక సహాయ చెక్కును బాధితుడి బంధువులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న పేదలకు అండగా నిలవడం తన బాధ్యత అని, విద్య, వైద్య, ఆర్థిక





రంగాల్లో అవసరమైన వారికి నిత్యం సహాయం చేస్తూ ముందుకు సాగుతానని అన్నారు. ఆయన సేవా భావనకు గ్రామస్తులు, యువత హర్షం వ్యక్తం చేశారు.

# చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ పురస్కారం.. రాష్ట్ర పారిశ్రామిక రంగానికే మణిహారం: ప్రత్తిపాటి

అబ్దుల్ కలాం .. చంద్రబాబును ఉద్దేశించి అన్నమాట ఎప్పటికీ నిజమవుతూనే ఉంటుంది.

ప్రధాని మోదీ ప్రశంస.. చంద్రబాబు వినూత్న ఆలోచనలు, కార్యదక్షతకు నిదర్శనం

అవరోధాలు, సంక్షోభాలు, సవాళ్లను ఎదిరించి ముందుకు సాగడమే చంద్రబాబు బలం

**చిలకలూరిపేట డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** "ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి 'విజన్ కలిగిన నాయకుడు' అన్న మాజీ రాష్ట్రపతి, స్వర్గీయ డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం వ్యాఖ్యలు ఎప్పటికీ నిజమవుతూనే ఉంటాయని, ఎన్నో ప్రశంసలు, పురస్కారాలకు ప్రామాణికం అవుతుందని ఎవరూ ఊహించి ఉందరు. హైదరాబాద్ ను గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్దే క్రమంలో చంద్రబాబు ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కొన్నారు. కానీ ఎక్కడా ఆయన తన ఆత్మస్థైర్యం కోల్పోలేదు. అనుకున్నది సాధించారు. ఎన్ని అవాంతరాలు, అడ్డంకులు, సవాళ్లు, సంక్షోభాలు



ఎదురైనా మొక్కవోని సంకల్పంతో లక్ష్యసాధన దిశగా సాగడమే ఆయన బలం. సాంకేతికత ఆధారిత పాలనను దేశానికి పరిచయం చేసిన మార్గదర్శకుడికి నేడు ప్రముఖ దినపత్రిక ది ఎకనమిక్ టైమ్స్ ప్రకటించిన ప్రతిష్టాత్మక పురస్కారం .. ఆయన పనితీరును మరోమారు దేశం గుర్తించేలా చేసింది. దార్శనిక నేతకు లభించిన బిజినెస్ రిఫార్మర్ పురస్కారం.. రాష్ట్ర పారిశ్రామిక రంగానికే మణిహారంగా భావించాలి. ప్రణాళికాబద్ధమైన ఆయన పనితీరు. దూరదృష్టితో కూడిన ఆలోచనలు, సుస్థిర అభివృద్ధికి సోపానాలుగా నిలుస్తాయనేది కాదనలేని నిజం. తెలుగు ప్రజలు ఆయనపై పెట్టుకున్న నమ్మకం.. విశ్వాసం ఎప్పుడూ వమ్ముకాలేదు. రాష్ట్ర విభజన సమయంలో దిక్కుతోచని స్థితిలో చీకట్లపాలైన ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ కు ఆయనే వెలుగు చుక్కానిలా మారారు. రాష్ట్ర దశ, దిశను మార్చే సమర్థుడి ప్రజల హృదయాల్లో నిలిచారు. అలానే గత పాలకుల విధ్వంసం, వినాశనంతో పతనావస్థకు చేరిన ఏపీని కేవలం ఏడాదిన్నరలోనే గట్టెక్కించాడు. అవినీతితో కుళ్లిపోయిన అన్ని వ్యవస్థల్ని అద్భుతంగా గాడిన పెట్టారు. ఇలా ప్రతిసారి రాజకీయ విమర్శకులు, గిట్టనివారి ఊహకు అందనివిధంగా ఎదిగి చూపించడం చంద్రబాబుకే సాధ్యమైంది. ప్రధాని మోదీ తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో అభివృద్ధిలో చంద్రబాబును రోల్ మోడల్ గా తీసుకున్నానని చెప్పడం తెలుగుజాతి అభిమాన నాయకుడి వినూత్న ఆలోచనలకు, కార్యదక్షతకు నిదర్శనం" అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ వద్ద ధర్నా





సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ పీవోకు వినతిపత్రం సమర్పణ

**రంపచోడవరం, డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం భారీ ధర్నా నిర్వహించారు. సిఐటియు రంపచోడవరం జిల్లా కార్యాలయం నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించి, అనంతరం ఐటీడీఏ పీవోకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పీవో సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. శాంతిరాజు మాట్లాడుతూ, గత 19 సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామపంచాయతీ స్థాయిలో ఉపాధి కూలీలకు ఆర్థిక భరోసా



కల్పిస్తూ, గ్రామాభివృద్ధికి కీలకంగా సేవలందిస్తున్నారని తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలులో దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రథమ స్థానం రావడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం నెలకు కేవలం రూ. 5,745 వేతనంతో కుటుంబాలను పోషించడం అసాధ్యంగా మారిందని, కనీస వేతనంగా నెలకు రూ. 26,000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు నిరాశే ఎదురైందని, గత ప్రభుత్వ కాలంలో జరిగినట్లుగానే అక్రమ తొలగింపులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. రాజకీయ ఒత్తిడులు, బలవంతపు రాజీనామాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం వలన పలుచోట్ల ఫీల్డ్ అసిస్టెంట్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కొన్నిచోట్ల హత్యలకు గురవుతున్నారన్న ఆందోళనకర విషయాలను ఆయన ప్రస్తావించారు. ఫీల్డ్ అసిస్టెంట్లపై జరుగుతున్న వేధింపులను వెంటనే అరికట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు చేసిన ప్రధాన డిమాండ్లు ఇవి: ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం నెలకు రూ. 26,000 చెల్లించాలి విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు అంగవైకల్యం లేదా మరణించిన కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి అర్హత, అనుభవం ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లకు పదోన్నతులు ఇవ్వాలి పక్క గ్రామాల్లో చేసిన పనిదినాలను సంబంధిత ఏపియాలకు కలపాలి ఎన్ఎంఎస్ భవన్, ఇతర యాప్స్ వినియోగానికి అవసరమైన 5జీ మొబైల్ ఫోన్‌లు, 5జీ సిమ్ కార్డులు అందించాలి ఉపాధి కూలీలకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ నాయకులు మడి శ్రీనుబాబు దొర, కారం రామకృష్ణ, పత్రి వెంకటగిరి, సారపు బాపన దొర, కే. సత్తిబాబు, వి. మోహన్ రెడ్డి, కారం శాంత కుమారి, కత్తుల సోమిరెడ్డి, కత్తుల మంగిరెడ్డి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన







**ప్రత్తిపాడు, డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** భూసార పరీక్షలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రత్తిపాడు మండల వ్యవసాయ శాఖాధికారిణి జోకా అమృత అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంపిక చేసిన కొన్ని పాఠశాలలు,ఉన్నత పాఠశాలల్లో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ)-వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో మట్టి నమూనా సేకరణ,పరీక్షా విధానాలపై ప్రత్తిపాడు మండలం లంపకలోవ హైస్కూల్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పంటలు దిగుబడులు బాగా రావాలంటే ఖచ్చితంగా భూసార పరీక్ష చేయించి సమతుల్య పోషకాల ఉండేలా చూసికోవాలని రైతులకు సూచించారు.అనంతరం ఆత్మ బి.టి.యం. నీలి బాబురావు సేకరించిన మట్టి నమూనా వివరాలను మొబైల్ యాప్లో ఆన్లైన్ చేసే విధానాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు పలువురు ఉపాధ్యాయులు,ఏఈవో బలరాం,వీఏఏలు సాయి గణేష్,మణికంఠ,శంకర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆగిన బస్సు సర్వీస్ పునః ప్రారంభం

ఎరిక్షన్ బాబు చొరవతో.

**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఎన్నో ఏళ్లుగా రద్దు చేయబడిన బస్సు సర్వీస్ మళ్ళీ రోడ్డెక్కింది.యర్రగొండపాలెం టీడీపీ కార్యాలయంలో గత వారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన నలగాటి ఆంజనేయులు అనే యువకుడు టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు మనవి చేస్తూ గతంలో రద్దు చేయబడిన బస్సు సర్వీస్ ను పునః ప్రారంభించాలని,తమ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని కోరారు.దీంతో ఒంగోలు ఆర్ టీ సి ఆర్ఎం తో మాట్లాడిన ఎరిక్షన్ బాబు బస్సును పునః ప్రారంభించాలని కోరారు. దీంతో ఈరోజు యర్రగొండపాలెం నుండి గంజివారి పల్లి గ్రామానికి బస్సు సర్వీస్ ప్రారంభించారు. దీంతో వందలాది మంది విద్యార్థులు,ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.తమ మనవికి స్పందించి తమ సమస్యను పరిష్కరించిన ఎరిక్షన్ బాబుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.





## కాఫీ, వరి పంట కోతపై ఐదు రోజుల శిక్షణ తరగతులు



**జి.మాడుగుల. డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలోని ఎం. నిట్టపుట్టు గ్రామంలో ఎం. నిట్టపుట్టు రైతు సాధికార సంస్థ సీఈవో గంగరాజు ఆధ్వర్యంలో ముంబైకు చెందిన గోల్డెన్ స్పైరల్ స్కూల్ విద్యార్థులకు కాఫీ మరియు వరి పంట కోతపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం గిరిజన ప్రాంతాల్లో సాగు చేసే పంటలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శిక్షణార్థులకు గిరిజన ప్రాంతాల్లో ప్రధానంగా పండించే కాఫీ, వరి తదితర పంటల సాగు విధానాలు, వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. ముఖ్యంగా కాఫీ తోటల్లో సాగు నిర్వహణ, కోత సమయం, పండ్ల ఎంపిక, ప్రాసెసింగ్ విధానాలు, మార్కెట్ స్థితిగతులపై అవగాహన కల్పించారు. అలాగే వరి పంటలో నాట్లు, కోత, పంటకోత విధానాలు, దిగుబడిపై ప్రభావం చూపే అంశాలను క్షేత్రస్థాయిలో చూపించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు వ్యవసాయంపై ఆసక్తి పెంచుకొని, రైతుల కష్టం, ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతను అర్థం చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. గిరిజన ప్రాంతాల జీవన విధానం, పంటల ప్రాధాన్యతను ప్రత్యక్షంగా తెలుసుకోవడం తమకు ఎంతో ఉపయోగపడిందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. నిట్టపుట్టు రైతు సాధికార సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా కళాశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వర్లు నాయక్

**యర్రగొండపాలెం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని యర్రగొండపాలెం పట్టణంలోని మదర్ థెరిస్సా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వర్లు నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దర్శి పాస్టర్ చంద్రశేఖర్,పాస్టర్ విజయలక్ష్మి హాజరయ్యారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్వమానవాళి పాపక్షేమాపన నిమిత్తం లోక రక్షకుడైన యేసుక్రీస్తు ఈ భూమిపై జన్మించడం గొప్ప బహుమానం అన్నారు. మానవాళి పట్ల ఆయన చూపిన ప్రేమ, దయ, కరుణ, శాంతి ద్వారా సమాజంలో జీవిస్తున్నామని అన్నారు. క్రైస్తవ మిషనరీలు భారత దేశంలో పేద ప్రజలకు చేసిన సేవలు అమోఘం అన్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణానికి క్రైస్తవ మిషనరీలు కృషి మరువలేనిదని అన్నారు.యేసుక్రీస్తు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ విద్యార్థులందరూ మంచిగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి, మా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదములు సీఎం సార్

సీఎం చంద్రబాబుకు బ్రిక్స్ 11 వ సమావేశం ఆల్బమ్ అందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** భారత దేశానికి, మా ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదములు సార్ అంటూ న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడకు బ్రిక్స్ 11 వ శిఖరాగ్ర సమావేశం ఆల్బమ్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అందించారు.ఈ సందర్భంగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బ్రెజిల్ (బ్రాసీలియా) లో నిర్వహించిన 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరమ్ పుస్తకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ పుస్తకంలో బ్రెజిల్‌లో జరిగిన 11 వ బ్రిక్స్ సమావేశాల్లో నేను పాల్గొన్న ఫోటోలు, ప్రసంగాలు, చర్చలు పొందుపరచడం అదృష్టంగా, గర్వకారణంగా, అపార గౌరవంగా, అనుభవంగా భావిస్తున్నానని ప్రపంచ స్థాయిలో మహిళా సాధికారత, కృత్రిమ మేధస్సు (%ూ×%), వాతావరణ మార్పు, ప్రజాస్వామ్య విలువలు వంటి కీలక అంశాలపై జరిగిన చర్చల్లో భారతదేశం తరపున స్వరం వినిపించడం నిజంగా ఆనందాన్ని ఇచ్చిందని, భారత దేశానికి, మా ప్రజలకు సేవ చేసే ప్రతి అవకాశం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పించడం ఆనందంగా ఉందని, బాధ్యతతో పనిచేస్తున్నానన్న సంతృప్తి ఇస్తుందని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## కుంగ్ ఫూ పోటీల్లో వారియర్ మంక్స్ విద్యార్థులు ప్రభంజనం, విజేతలకు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆర్థిక ప్రోత్సాహం

**ఆలమూరు, డిసెంబర్ 19(అఖండ భూమి న్యూస్):** బాపట్లలోని పల్లపు ఐలయ్య మెమోరియల్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ పోటీల్లో డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల జొన్నాడ గ్రామానికి చెందిన ' వారియర్ మంక్స్ మార్షల్స్' విద్యార్థులు పతకాల పంట పండించారు. ఈ సందర్భంగా విజేతలకు కుంగ్ ఫూ కరాటే గౌరవ అధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత, అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు, సేవాప్రతులు డాక్టర్ చల్లా ప్రభాకర రావు విద్యార్థులను అభినందిస్తూ, వారి క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు 5,000 రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.?మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ కె. సత్తిబాబు పర్యవేక్షణలో శిక్షణ పొందిన విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించారు:వైట్ బెల్ట్: ఓ. చిరంజీవి,ఎల్లో బెల్ట్: టి. జీవన్ కుమార్,?ఆరెంజ్ బెల్ట్: డి.అభిలాష్,?గ్రీన్ బెల్ట్: కె. కార్తీక్ కుమార్,?సీనియర్ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన పి. నాని బాబు మరియు సిహెచ్. వెంకటేశ్ సతీష్ లు ఛత్తీస్‌గఢ్‌లో జరగబోయే 9వ నేషనల్ ఉషు ఫెడరేషన్ పోటీలకు ఎంపిక అయిన వారిని డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో చల్లా భూషణం వారియర్ మార్షల్స్ ఫౌండర్ లంకె వెంకటరెడ్డి మరియు సీనియర్ మాస్టర్ నార్గని సెంథిల్ కుమార్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించడం గర్వకారణమని, వారికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.





## డ్రోన్ టెక్నాలజీ ద్వారా పురుగుమందుల పిచికారిపై రైతులకు ప్రదర్శన క్షేత్రం

కే నీరజ కిసాన్ డ్రోన్స్ యొక్క ఉపయోగాలు



**యర్రగొండపాలెం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండలంలో బోయిలపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలో "వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, ప్రకాశం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో "డ్రోన్ టెక్నాలజీ ద్వారా పురుగుమందుల పిచికారిపై రైతులకు ప్రదర్శన క్షేత్రం " అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయలపల్లి రైతులకు కంది పంటలో డ్రోన్ ద్వారా పురుగు మందుల పిచికారి చేపించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి కే నీరజ కిసాన్ డ్రోన్స్ యొక్క ఉపయోగాలు రైతులకు వివరించారు. పురుగుమందులు డ్రోన్ ద్వారా పిచికారీ చేయడం ద్వారా పురుగుమందుల వృధా,నీటి వృధా అరికట్టవచ్చు సమయం ఆదా అవుతుంది అని తెలిపారు.కూలీల కొరత కూడా అధిగమించవచ్చు. దీనితో పాటుగా పురుగుమందులు పిచికారీ చేసేటప్పుడు వాటి అవశేషాల వలన కలిగే అనారోగ్య సమస్యలు నివారించవచ్చు. ప్రభుత్వం వారు 80 శాతం రాయితీ తో రైతులకు కిసాన్ డ్రోన్స్ అందచేస్తున్నారు అని తెలిపారు. నూతన సాంకేతికతను వినియోగించుకొని రైతులు అధిక దిగుబడులు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోయలపల్లి గ్రామ సర్పంచ్, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ పండుగ సందర్భంగా మానసిక వికలాంగులకు నిత్యవసర సరుకులు

వాదంపల్లి గ్రామం సంద్రపాటి.యోహాను

గవర్నమెంట్ డాక్టర్ బి.వినయ్ కుమార్



**ఎర్రగొండపాలెం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం సన్ జో మానసిక అనాధాశ్రమమునకు క్రిస్టమస్ పండుగ సందర్భంగా వాదంపల్లి గ్రామానికి చెందిన సంద్రపాటి యోహాను కుమారి వారి కష్టార్జితంతో నిత్యవసర సరుకులు ఫ్రూట్స్ తీసుకురావడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎర్రగొండపాలెం గవర్నమెంట్ డాక్టర్ బి వినయ్ కుమార్ హాజరై మానసిక వికలాంగులకు ఎలాంటి సేవలు అందించాలో వారిని ఏ విధంగా చూసుకోవాలో నిర్వాహకులకు వివరించి వైద్య ఆరోగ్య సూచనలు సలహాలు ఇచ్చి ఆయన చేతుల మీదుగా నిత్యవసర సరుకులు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం అనేది చాలా మంచి విషయంగా నేను భావిస్తున్నాను మానవసేవయే మాధవ సేవగా భావించి ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహృదయంతో సన్ జో అనాధ ఆశ్రమానికి తోచిన సాయం అందించి ఆదుకోవాలని కోరుచున్నాను ఈ కార్యక్రమంలో సంద్రపాటి విజయ్ కుమార్ పూర్ణ కంటి తిరుమలయ్య, దేవసోత్ మంత్ర నాయక్, కలివేల మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఎంపీటీసీ బిడిజన అప్పారావు



తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలింపు

**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొవడంతో డౌనూరు ఎంపీటీసీ విడిచిన అప్పారావుకు తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం బైకుపై కొయ్యూరు బిడిజన అప్పారావు వస్తుండగా ధర్మవరం సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం అధిక వేగంతో ఢీక్కోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయని గ్రామస్తులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ అప్పారావును ప్రథమ చికిత్స కోసం డౌనూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు .అక్కడి నుండి మెరుగైన సేవలు నిమిత్తం నర్సీపట్నం హాస్పటల్ కు తరలించినట్లు తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ అల్లూరి జిల్లా అధ్యక్షుడిగా వేంపాటి తలుపులు



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కంటారం గ్రామానికి చెందిన వేంపాటి తలుపులు అల్లూరి జిల్లా హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు. ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర ఇన్చార్జి జక్కు నరసింహమూర్తి తెలిపారు. ఈ నియామక పత్రాన్ని నర్సీపట్నం లో నర్సీపట్నం ఏఎస్ డబ్ల్యూ ఓ బాబురావు. జక్కు నరసింహమూర్తి. అనకాపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఎల్. ఎల్లాజీ. టీచర్ ఏ రమణమూర్తి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు తలుపులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేంపాటి తలుపులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తానని ఎవరికి అన్యాయం జరిగిన అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పదవినిచ్చిన రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి కు ధన్యవాదాలు తెలిపారు.

## ఆకట్టుకున్న పిక్నిక్ కార్యక్రమం.



**జి.మాడుగుల, డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** జి. మాడుగుల మండలంలోని కొత్తూరు మీనిగురుకులంలో శుక్రవారం పిక్నిక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మత్స్యరాస విజయకుమారి మాట్లాడుతూ, విద్యార్థుల మానసిక ఉల్లాసం, స్నేహభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు, థింసా,నాటికలు వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరిని అలరించారు. ఈ పిక్నిక్ కార్యక్రమం విద్యార్థులకు మధురానుభూతిని మిగిల్చిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## సున్నిపెంట పెట్రోల్ బంక్ సమీపంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న సిఐ చంద్రబాబు ఎస్ఐ సుబ్బారెడ్డి





**శ్రీశైలం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ఆత్మకూర్ డి.ఎస్.పి ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని డిఎస్పి ఆదేశాల మేరకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకునేందుకు సున్నిపెంట సీఐ చంద్రబాబు ఎస్ఐ సుబ్బారెడ్డి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు హైదరాబాదు నుంచి వచ్చే వారికి అవగాహన కల్పిస్తూ పోలీసులు అనేక రకాలుగా వీరికి అనగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు రాష్ట్రం దాటి శ్రీశైల దేవస్థానానికి దర్శనార్థం వస్తువు ఉండడంతో వాహ నాలలో ప్రయాణం చేసే వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఇది గమనించిన పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రయివేటు, ఆర్టీసీ బస్సులు రోడ్డు ప్రమాదాలకు గురై పదుల సంఖ్యలో ప్రయాణీకులు మృత్యువాత పడుతుండటంతో వాహనాలను తనిఖీల కోసం ప్రత్యేక డ్రైవ్ ఆత్మకూరు డిఎస్పి ఆధ్వర్యంలో .ఈ సందర్భంగా సీఐ చంద్రబాబు ఎస్సై సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వారి సిబ్బందితో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది అని సీఐ చంద్రబాబు ఎస్సై సుబ్బారెడ్డి తెలపడం జరిగింది

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి. అని తెలిపిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి





**వేల్పనూర్, శ్రీశైలం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** బుడ్డా రాజశేఖర్ రెడ్డి శ్రీశైలం నియోజకవర్గంనకు చెందిన 32 మంది, లబ్ధిదారులకు మంజూరైన రూ.15 లక్షల విలువగల చెక్కులను వేల్పనూరు గ్రామం నందు పంపిణీ చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలి పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేస్తున్నాం. అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి ఆయన స్వగృహంలో అర్హులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశామని ఆయన తెలిపారు

## జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు



**దేవనకొండ డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన దేవనకొండలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. శుక్రవారం జూనియర్ కళాశాల భోజన పథకం అమలు తీరుపై ఏఐఎస్ఎఫ్ నాయకులు వంట సిబ్బంది తో మాట్లాడి నాణ్యమైన భోజనాన్ని అందించాలని, సక్రమంగా మెనూ ప్రకారం ఆహారం అందించాలని కోరారు, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో %ూాxూఖీ% మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్, మండల నాయకులు రవి, సురేంద్ర, ఉమేష్, అరవింద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఢిల్లీలో బిజెపి నూతన కార్యనిర్వాహక అధ్యక్షులును మర్యాద పూర్వకంగా కలిసిన సీఎం చంద్రబాబు బృందం



**నందికొట్కూరు డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** న్యూఢిల్లీలో అఖిల భారత బీజేపీ నూతన కార్యనిర్వాహక అధ్యక్షులు నితిన్ నబిన్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , రాజ్యసభ సభ్యులు సానా సతీష్ , నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి లు మర్యాద పూర్వకంగా శు క్రవారం సాయంత్రం కలిసి నూతన కార్యనిర్వాహక బీజేపీ అధ్యక్షులు గా ఎంపికైనందున శు భాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమారుని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గ ణి యా









**శ్రీశైలం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానంలో శుక్రవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వార్ల దర్శనార్థం శ్రీశైలానికి విచ్చేసిన భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా , జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు తదితరులు. ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వారిధర్మపత్ని శ్రీమతి అనురాధ కుమార్ ని కూడా స్వామి వార్ల దర్శనార్థం హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎంపీటీసీ నీ వైసిపి నేతలు పరామర్శ.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** రెండు దీచక్ర వాహనాలు ఢీ కొన్న ప్రమాద సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఎంపీటీసీ బీడీజాన అప్పారావు ను కొయ్యూరు మండలం వైసిపి నేతలు పరువురు పరామర్శించారు. ఈ మేరకు నర్సీపట్నం ఏరియా హాస్పటల్ లో చికిత్స పొందుతున్న ఆయనను శుక్రవారం హాస్పటల్ కు వెళ్లిన మండల వైసిపి పార్టీ మాజీ అధ్యక్షులు జల్లి బాబులు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు రెగటి ముసిలినాయుడు, డౌనూరు సర్పంచ్ పొట్టిక పోతురాజు, చిన్నయ్య పడల్, కూడా రాజబాబు, సర్పంచ్ నీలపు సూరిబాబు, తదితరులు పరామర్శించారు. ఎంపీటీసీ అప్పారావు కు మెరుగైన వైద్యం అందించాలని వారంతా వైద్యులను కోరారు. త్వరితంగా అప్పారావు కోలుకోవాలని వారు అన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన పనులు

### 10వ వార్డులో రూ. 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన...





**చిలకలూరిపేట డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని 10వ వార్డు పరిధిలో స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి వర్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు రూ. 30 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం నాడు శంకుస్థాపన చేశారు.వార్డు అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే ప్రత్తిపాటి దృష్టికి సమస్యలు...**

10వ వార్డులోని మోమిన్ బజార్, ఇస్లాంపేట, కబేళా బజారుకు సంబంధించిన ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉందని, మురుగునీరు కూడా ఇళ్ల ముందర నిలుస్తుందని వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వార్డు నాయకులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా అవసరాలను గుర్తించిన ఎమ్మెల్యే, వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించడమే కాకుండా, పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

**ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశాలతో అభివృద్ధి పనులు...**

ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన కేటాయించిన ఈ నిధులతో వార్డులో ప్రధానంగా ఈ క్రింది పనులు చేపట్టనున్నారు, ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా నూతన సిమెంట్ రహదారులు. మురుగునీరు నిల్వ ఉండకుండా కాలువల నిర్మాణం. విద్యుత్ సౌకర్యం లో-వోల్టేజ్ సమస్య తీర్చేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్ మరియు కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటు..

**అభివృద్ధి అంటేనే ప్రత్తిపాటి: సమద్ ఖాన్...**

ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సమద్ ఖాన్ మాట్లాడుతూ.. "అభివృద్ధికి మారుపేరు ప్రత్తిపాటి పుల్లారావు. గత రెండున్నర దశాబ్దాలుగా ఆయన చిలకలూరిపేట అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం," అని పేర్కొన్నారు. అలాగే, వార్డుల పరిధిలో పేదల కోసం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మరియు వార్డు అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ మాట్లాడుతూ.. తమ విన్నపంపై తక్షణమే స్పందించి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ అబ్దుల్ రహీం ఏఈ మణి. వార్డు సెక్రెటరీ షేక్ దరియావలి. యూనిట్ ఇంచార్జి అబ్దుల్ మజీద్, జిల్లా నాయకులు ఎస్ఎం కమల్ బాషా,తెలుగు యువత నాయకులు షేక్ కరీముల్లా .జాన్ పీరా, సయ్యద్ హుస్సేన్.బూత్ కన్వీనర్ షేక్ బాజీ, అబ్దుల్లా. సయ్యద్ మౌలాలి,సయ్యద్ మొహియుద్దీన్, బషిరా హసన్ అహ్మద్.11వ వార్డు సెక్రటరీ సుభాని, మున్సిపల్ కాంట్రాక్టర్లు జానీ భాష, కాటా బత్తునీ శ్రీనివాసరావు.మరియు పెద్ద ఎత్తున వార్డు ప్రజలు పాల్గొన్నారు..

# మున్సిపల్ కార్మికులపై లాఠీఛార్జిని ఖండిస్తూ బాపట్లలో నల్ల రిబ్బన్లతో మున్సిపల్ కార్మికుల నిరసన




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్) :** బాపట్ల లో మున్సిపల్ కార్మికులపై లాఠీఛార్జిని ఖండిస్తూ నల్ల రిబ్బన్లతో మున్సిపల్ కార్మికుల నిరసనలు వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిఐటియు బాపట్ల పట్టణ నాయకులు కె.శరత్ మాట్లాడుతూతమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం శాంతియుతంగా ఆందోళనకు దిగిన నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం హేయమైన చర్యని. రోడ్డుపై ఈడ్చుకుంటూ తీసుకెళ్లి బలవంతంగా అరెస్టు చేయడాని అదే సందర్భంగా మహిళా కార్మికుల పట్ల పోలీసులు అసభ్యకరంగా ప్రవర్తించారను. పోలీసుల జులుంతో మహిళా కార్మికులతోపాటు పలువురికి గాయాలయ్యాయినీ. 14 రోజుల సమ్మె కాలానికి జీతాలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని, గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో గత 45 రోజులుగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నప్పటికీ అధికారుల్లో స్పందన లేకపోవడంతో గత మూడు రోజుల నుంచి విధులను బహిష్కరించి సమ్మెకు దిగారు అని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా అధికారులను నేరుగా కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకోవాలని నిర్ణయం తీసుకును.అందులో భాగంగా బారా షాహిద్ దర్గా ప్రాంతం నుంచి మున్సిపల్ కార్మికులు ప్రదర్శనగా కార్పొరేషన్ కార్యాలయానికి బయలుదేరి వెళుతున్న కార్మికులను. వారిని నెల్లూరు నగర ఇన్చార్జి డిఎస్పీ, రూరల్ డిఎస్పీ, స్పెషల్ పోలీసు బలగాలు, రోప్ పార్టీ పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ నిర్బంధాన్ని అధిగమించి కార్పొరేషన్ కార్యాలయం వర్షకు కార్మికులు చేరుకున్నాడు. అక్కడ కూడా వారిని పోలీసులు అడ్డగించారు. తమ సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ అధికారులు గతంలో హామీ ఇచ్చారని, వీటిని అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చామని, తమను లోపలికి అనుమతించాలని కార్మికులు కోరాడు కార్పొరేషన్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తు న్నందున లోపలికి వెళ్లేందుకు వీల్లేదంటూ పోలీసులు తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా పోలీసులకు, కార్మికులకు మధ్య వాగ్వివాదం చోసుకుంది. దీంతో, పోలీసులు రెచ్చిపోయారు లాఠీలకు పనిచెప్పారు. మహిళా కార్మికులను తోసిపవేశారు వారి పైన కూడా విచక్షణ రహితంగా లాఠీ ఛార్జ్ చేయడాని ఖండిస్తూ ఈరోజు బాపట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల నల్ల రిబ్బన్ల తలకు కట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల పట్టణ కో కన్వీనర్ ఓ.లక్ష్మణరావు మరియు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటి అనుబంధం బాపట్ల అధ్యక్ష కార్యదర్శులు అశోక్ నానిమురళి అంకారావు,వెంకటేశ్వర్లు ఇస్మాయిల్ ప్రమీల ఏసుమ రాజమ్మ తదితరులు పాల్గొన్నారు

## తిరుమల గిరి పాఠశాల ఆయమ్మ సేవలు కొనియాడిన యంఇఓ ఆంజనేయులు




**యర్రగొండపాలెం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం లోని జిపియస్ తిరుమల గిరి కాలనీ లో పనిచేస్తున్న ఆయమ్మ కుమారి చక్కని విధినిర్వహణలో అందరికీ ఆదర్శంగా వుందన్నారు. పాఠశాలను సందర్శించిన యంఇఓ మాట్లాడుతూ పాఠశాలకు యివ్వబడిన లిక్విడ్ ఉపయోగిస్తూ , బూజులేకుండా గోడలు , బెంచీలు శుభ్రపరచటమే గాక విద్యార్థుల ఆరోగ్యం పై ఎప్పుడూ జాగ్రత్తలు తీసుకుంటూ వుందని మండలం లోని అన్ని పాఠశాలలో ఇలానే ఆయమ్మలు విధులు నిర్వహించాలన్నారు.ప్రతీరోజూ పాటశాలను శు భ్రపరచటమే గాక అలికి అందమైన రంగవల్లులతో చూచుటకు అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దటం అభినందనీయమన్నారు.డిగ్రీ కళాశాల శ్రీధర్ నాయుడు,రామ కోటయ్య, ఇతర అధ్యాపకులు, నాగ మల్లీశ్వరి విద్యార్థులుతో కలిసి ఆంజనేయులు పూలదండ శాలువా తో సన్మానించారు కార్యక్రమంలో యంఇఓ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమల్లేశ్వరి , గ్రామస్థులు , విద్యార్థులు పాల్గొన్నారు.అంతకుముందు మండలం లోని తిరుమల గిరి కాలనీ పాఠశాల లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్రీ రామ కోటయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి %చీూ% కార్యక్రమాలలో పాల్గొన్నట్లు ఆంజనేయులు తెలిపారు.కార్యక్రమానికి హాజరైన ఆంజనేయులు శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ (నేషనల్ సర్వీస్ స్కీమ్) లో చేరటం అంటే ఒక రక మైన దేశభక్తే నన్నారు. సమాజ సేవే ప్రధాన లక్ష్యంగా పాఠశాలస్థాయి నుంచే వీరికి తర్ఫీదు నివ్వటం , పాఠశాల స్థాయి లో బుల్ బుల్ , స్కౌట్స్ , గైడ్స్ ,అని వివిధ రకాల పేర్లతో వున్నప్పటికీ అందరి ప్రధాన లక్ష్యం సమాజ సేవే నన్నారు. ప్రధానంగా పరిసరాల పరిరక్షణ పరిశుభ్రత, హెల్త్, అక్షరాస్యత క్యాంపులు లాంటి స్వచ్ఛంద సేవా , ప్రమాదాల సమయాన సేవలు , సానుభూతి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నాయనీ %చీూ% ని కొనియాడారు. ప్రతీ విద్యార్థికి ఇటువంటి వాటిలో చేరటం వలన క్రమశిక్షణ , అంకిత భావం , దేశభక్తి , పెద్దలపట్ల గౌరవం , అక్రమం అన్యాయాల పై పోరాటం మొదలైన లక్షణాలు అలవడటమే గాక , మంచి దేహధారుడ్యం తో చక్కని క్రమశిక్షణ అలవడుతాయనీ ప్రతీ విద్యార్థి ఎన్ఎస్ఎస్ లో చేరటానికి ప్రయత్నించాలన్నారు.కళాశాల అధ్యాపకులు , గైడ్ రామ కోటయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కళాశాలలో 50మంది విద్యార్థులు వున్నారనీ విపత్కర పరిస్థితి సంభవించినపుడు ముందుంటారన్నారు. ప్రతీ ఒక్కరికీ స్వతంత్ర భావాలున్నప్పటికీ ఎన్ఎస్ఎస్ లో చేరితే అన్నీ ఒక్కటిగా మారి దేశసేవ - అంకిత భావం ఏర్పడుతాయన్నారు ఇందులో భాగంగా స్వచ్ఛతా కార్యక్రమాలు, కుటుంబ సర్వే నిర్వహించి గ్రామంలోని యువకులకు , జనాలకు యన్ యస్ యస్ గురించి అవగాహన కల్పించారు.

# ధర్మవరం హైస్కూల్లో బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ







### సిడిపివోలు పద్మావతి,వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహణ

### ఎమ్మెల్యే చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వ మొబైల్ ఫోన్లు

### నవంబర్ 27 నుండి మార్చి 8 వరకు మూడు దశల్లో కార్యక్రమం

### బాల్య వివాహాల నిర్మూలనే కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం



**ప్రత్తిపాడు, డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శంఖవరం,ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టుల సిడిపివోలు వెంకటలక్ష్మి,పద్మావతిల ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలన్నారు.ముందుగా సిడిపివోలు వెంకటలక్ష్మి, పద్మావతిల ఆధ్వర్యంలో వందేమాతర గీతాన్ని ఆలపించి,బాల్య వివాహ నిర్మూలనకై ప్రతిజ్ఞ చేపట్టారు.అనంతరం బాల్య వివాహాల వల్ల చోటు చేసుకునే అనర్థాలపై విద్యార్థులతో నాటిక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.అనంతరం ప్రత్తిపాడు,శంఖవరం ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొబైల్ ఫోన్లను ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజన్ 2047 కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ లో భాగంగా బాల్య వివాహాలను అరికట్టడం ఒక ముఖ్యమైన ఇండికేటర్ గా గుర్తించారు కనుక ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమాన్ని నవంబర్ 27 నుండి జనవరి మార్చి 8 వరకు మూడు దశల్లో నిర్వహిస్తున్నామని,నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.చిన్నతనంలో పెళ్లి చేసుకోవడం వల్ల చట్టపరమైన సమస్యలతో పాటు ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు.బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు నిండకుండా వివాహం చేస్తే చట్ట రీత్యా నేరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ,గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,కూటమి నాయకులు పర్వత సురేష్,కీర్తి వెంకట సుభాష్,మేడిశెట్టి బాబీ,దాసం శేషారావు,మంతెన వెంకటరమణ,ఇళ్ల అప్పారావు,బొల్లు చిన్నా,బొండాడ నారాయుడు,మిరియాల శ్రీను,అడ్డాల త్రిమూర్తులు,లొండ లోవరాజు,ముప్పనబోయిన ఏసుబాబు,ఐసిడిఎస్ అధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో సకాలంలో సమస్యల పరిష్కారం: ప్రత్తిపాటి

అన్ని శాఖల్ని సాంకేతికతవైపు మళ్లించాలన్నదే ముఖ్యమంత్రి వినూత్న ఆలోచన

రియల్ టైమ్ లో ప్రజల సమస్యలు పరిష్కారమై వారి సంతృప్తి స్థాయి పెరగాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** కూటమిప్రభుత్వంలో సంక్షేమ పథకాల అందజేతలో అర్హులకు అన్యాయం జరగదని, గత ప్రభుత్వంలా మోసకారీ సంక్షేమంతో ప్రజల్ని దగా చేయడం ఉండదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి మాట్లాడారు.ప్రజలు తాము అందించే అర్జీలను కూడా సంబంధిత ప్రభుత్వ విభాగాలకు నేరుగా పంపించేలా మనమిత్ర యాప్ ను వినియోగించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవడం వల్ల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని ప్రత్తిపాటి సూచించారు. ప్రజల సమస్యల్ని రియల్ టైమ్ లో వేగంగా పరిష్కరించి, వారి సంతృప్తి స్థాయిని పెంచాలన్న లక్ష్యంతో చంద్రబాబు అన్ని శాఖల్ని సాంకేతికత వైపు మళ్లించే దిశగా వినూత్న ఆలోచనలు చేస్తున్నారన్నారు.

**పింఛన్ల కేటాయింపులో కలెక్టర్లకు వెసులుబాటు..**

**అర్హులకు మేలు**

పింఛన్లకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు అందుతాయని, అనర్హుల తొలగింపులో మాత్రం ప్రభుత్వం కచ్చితంగా వ్యవహరిస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. గత ప్రభుత్వంలో దివ్యాంగుల పింఛన్ల పంపిణీలో అవకతవకలు జరిగినందునే, కూటమి ప్రభుత్వం వాటి పునఃపరిశీలనపై దృష్టి పెట్టిందన్నారు. సామాజిక పింఛన్ల కేటాయింపులో జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం కొంత వెసులుబాటు ఇచ్చిందని, దానివల్ల దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, కేన్సర్ బాధితులు, దివ్యాంగులకు మేలు జరుగుతుంద న్నారు. ప్రభుత్వం నుంచి మంజూరయ్యే నిధుల్ని సక్రమంగా అన్నివార్డుల్లో అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నామని, కాస్త అటూ ఇటూగా పట్టణవ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజ్ లు, తాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పనాపనులు వీలైనంత త్వరగా పూర్తిచేస్తామన్నారు. టిడ్కో గృహ సముదాయంలో మౌలిక వసతులు కల్పన చాలావరకు పూర్తయిందని, ఇళ్లు పొందినవారు విధిగా నివాసముండాల్సిందేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, టీడీపీ నాయకులు కనమర్లపూడి రమేష్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం పర్యటన




**శ్రీశైలం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శుక్రవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనార్థం శ్రీశైలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకోవడం తనకు, తన కుటుంబానికి లభించిన గొప్ప అదృష్టమని తెలిపారు. పరమశివుని మరియు అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. శ్రీశైల దేవస్థానంలో శివశక్తుల దర్శనం తనకు, తన కుటుంబానికి మరపురాని అనుభూతిగా నిలుస్తుందని పేర్కొన్నారు. చివరగా జై భారత్ జై హింద్, అని నినాదం చేశారు.

## యుఐపిఎం వరల్డ్ లో ప్రతిభ కనబరిచిన దండు వెంకటేష్. సన్మానించిన గ్రామస్తులు.



**తుగ్గలి డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** దక్షిణాఫ్రికాలో డిసెంబర్ 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరిగిన యుఐపిఎం ప్రపంచ స్థాయి సిమ్మింగ్ రన్నింగ్ పోటీలలో భారతదేశం తరఫున దండు వెంకటేష్ పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. తుగ్గలి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన దండు వెంకటేష్ డిసెంబర్ 2025 దక్షిణాఫ్రికాలో జరిగిన యుఐపిఎం వరల్డ్ ఛాంపియన్షిప్ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి ఈ పోటీలలో పాల్గొని మిక్స్ డే రిలే? కాంస్య పథకం జూనియర్ మెన్ బైథిల్ ? రజత పతకం సాధించారు. దీంతో శుక్రవారం గ్రామానికి చేరుకున్న దండు వెంకటేష్ కు గ్రామస్తులు మేళతాళాలతో స్వాగతం పలికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, మైనార్టీ విభాగపు టిడిపి జిల్లా నాయకులు మా భాష, ఎస్సీ ఉద్యోగుల సంఘం నాయకుడు శ్రీరాములు, స్థానిక టిడిపి నాయకులు రామయ్య, అక్బర్ బాషా, కోటేష్ గౌడు తదితరులు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన దండు వెంకటేష్ భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించి దక్షిణాఫ్రికాలో జరిగిన సిమ్మింగ్, రన్నింగ్ ,పోటీలలో పాల్గొని వివిధ పథకాలు సాధించడం తమ గ్రామానికి ఎంతో పేరు ప్రతిష్టలు వచ్చాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలలో దండు వెంకటేష్ విజయం సాధించాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా దండు వెంకటేష్ మాట్లాడుతూ ఇంకా భవిష్యత్తులో ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు, ఒలింపిక్స్ క్రీడలలో పాల్గొనాలనే లక్ష్యంతో ముందుకెళ్తానని తెలిపారు.

## ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఆదేశాలతో ములమడుగు గ్రామనికి వెలుగు నిచింది



**పుల్లల చెరువు డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం కొమరోలు పంచాయతీ మూలమడుగు గ్రామంలో ఎన్నో ఏళ్ల తరబడి వీధిలైట్లు లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు . వీధి బాటన కాలినడక నడవాలన చీకటిగా ఉండటంతో మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు, వికలాంగులు,అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు వాపోయారు. సాయంత్రం ఏడైతే చాలు బజారున వెళ్లి నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలన చీకటిగా ఉండటంతో మూలమడుగు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని గ్రామ పెద్దలు ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ తో విన్నపించుకున్నారు.అవిషయాన్ని శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టిలోకి తీసుకొని. వెంటనే స్పందించిన శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పుల్లలచెరువు మండల సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, రోషి రెడ్డి ఆధ్వర్యంలో గడ్డం నాగేశ్వరరావు సహకారంతో శుక్రవారం ఆ గ్రామానికి సరిపడా వీధిలైట్లుని అందించడం జరిగింది. మూలమడుగు గ్రామస్తులు ఆనంద వ్యక్తంతో ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ కి పుల్లలచెరువు సీనియర్ నాయకులకి గడ్డం నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంధ్ర శబరిమలైలో ఈ నెల 21 హిందూ సమ్మేళనం



**శంఖవరం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** శంఖవరం మండలంలోని సిద్దివారి పాలెంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న ఆంధ్ర శబరిమలైలో ఈనెల 21న హిందూ సమ్మేళనం జరుగుతుందని ఆంధ్ర శబరిమలై ట్రస్ట్ చైర్మన్ భూపతి, డాక్టర్ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు గురుస్వామి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో హిందూ బంధువులతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఖండ ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు పాల్గొని, హిందువుల మనోగతాలు, ఐక్యత వంటి అంశాలతో పాటు ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించే అంశాలపై వివరిస్తారని, హిందూ బంధువులందరూ ఈ నెల 21న ఆంధ్ర శబరిమలై లో జరిగే హిందూ సమ్మేళనంలో పాల్గొని, విజయవంతం చేయాలని శ్రీనివాసరావు గురుస్వామి కోరారు.

## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం పర్యటన

పూల మొక్కతో స్వాగతం పలికి జిల్లా ఎస్పీ.



**శ్రీశైలం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలానికి భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శుక్రవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనార్థం శ్రీశైలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహం వద్దకు రాగానే జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ %ఖూా% గారు పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకోవడం తనకు, తన కుటుంబానికి లభించిన గొప్ప అదృష్టమని తెలిపారు. పరమశివుని మరియు అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు శ్రీశైల దేవస్థానంలో శివశక్తుల దర్శనం తనకు, తన కుటుంబానికి మరపురాని అనుభూతిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## గ్రీవెన్స్‌లో వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం తప్పనిసరి : ఎమ్మెల్యే గిత్త జయసూర్య..



**నందికొట్కూరు, డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరులో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రజల నుంచి ఫిర్యాదులు శుక్రవారం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రీవెన్స్‌లో వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణం, విద్యుత్, తాగునీరు, ఉపాధి హామీ తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా అందినట్లు తెలిపారు. అత్యవసర సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొని ప్రజల సమస్యల నమోదు, పరిష్కారానికి సహకరించారు.

## బ్రహ్మశ్రీ కింతాడ సన్యాసిరావు మృతి తీరని లోటు

-విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు.



**డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** బ్రహ్మశ్రీ కింతాడ సన్యాసిరావు మృతి కళా రంగానికే కాకుండా, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘానికి ఎంతో తీరని లోటని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అత్తిలి వీరబ్రహ్మం,కిర్లంపూడి మండల విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గానుగుల శ్రీనివాస్,సంఘం నాయకులు కొత్తల ప్రసాద్,దివిలి అచ్చారావు,లక్కోజు శివ పలువురు నాయకులు అన్నారు.బ్రహ్మశ్రీ కింతాడ సన్యాసిరావు శుక్రవారం ఉదయం మృతి చెందారు.విషయం తెలుసుకున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరికథలు, బుర్రకథలు,భజన కీర్తనలు ద్వారా ఎంతోమంది కళాకారులను తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.అమెరికాలో జరిగిన తానా సభలకు వెళ్లి మన దేశ సంస్కృతి తప్పెడు గుళ్లతో పరిచయం చేసిన మహానుభావులు అన్నారు.చిల్లంగి వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో ముఖ్య పాత్ర వహించిన వ్యక్తి, చిల్లంగి సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణ కర్త, కిర్లంపూడి గ్రామంలో విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘానికి భీష్మాచార్యులుగా ఎన్నో సేవలు అందించిన కింతాడ సన్యాసిరావు లేకపోవడం సంఘానికి తీరని లోటు ఆయన అకాల మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంక్షేమ సంఘం తరఫున వారి కుటుంబానికి ఇది తీరని లోటుగా భావిస్తూ ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ కామాక్షీ అమ్మవారి, విశ్వకర్మ, బ్రహ్మంగారి ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

## పిట్టలవానిపాలెం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన



**పిట్టలవాని పాలెం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** పిట్టలవానిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. బాపట్ల డిప్యూటీ విద్యాశాఖ అధికారి శివనాగబాబు మండల విద్యాశాఖ అధికారి 2 రాజారత్నం వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెజ్జం పద్మారావు గారు మరియు కాజీ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతి రావు వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ ప్రదర్శనలో వివిధ ఉన్నత పాఠశాలలు ప్రాథమికోన్నత పాఠశాల నుండి విద్యార్థులు నమూనాలను తీసుకుని వచ్చి చక్కగా ప్రదర్శించారు

ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు మండల కోఆర్డినేటర్ గా లచ్చి కోటేశ్వరరావు వ్యవహరించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలు

1.వ్యక్తిగత విభాగంలోఖాజీపేట పాలెం హై స్కూల్ విద్యార్థి కే సంపత్ రూపొందించిన డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రాజెక్టు 2. గ్రూపు విభాగంలో అల్లూరు హైస్కూల్ కి చెందిన అక్కల మణికంఠ రెడ్డి, హర్షిత రూపొందించిన వాటర్ లెవెల్ ఇండికేటర్. 3. మరొక గ్రూపు విభాగంలో గవర్నమెంట్ హై స్కూల్ పిట్లవానిపాలెం విద్యార్థులు మహతి మరియు రితిక రూపొందించిన ప్లాంట్ సెల్. 4. టీచర్ ప్రాజెక్ట్ విభాగంలో అల్లూరు హైస్కూల్ బయాలజీ ఉపాధ్యాయుడు రూపొందించిన సొల్యూషన్ టు పొల్యూషన్ అనే ప్రాజెక్టులు జిల్లా స్థాయికి ఎంపికయ్యాయి

## విధ్యార్థులకు భోధన, భోజన నాణ్యత, అందించాలి

ఏటిడబ్ల్యూ ఓ క్రాంతి కుమార్ అదేశాలు.






**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యభోధన తో పాటు భోజన, వసతి సౌకర్యం కల్పించటంలో తగిన నాణ్యతతో అందించి మెరుగైన ఫలితాలు సాధించాలని ఏటిడబ్ల్యూ ఓ క్రాంతి కుమార్ ఆదేశించారు. కొయ్యూరు మండలంలోని అతి మారుమూల (మండల కేంద్రానికి 130కిలోమీటర్ల దూరంలో) ఉన్న మఠం భీమవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలను శుక్రవారం ఏటిడబ్ల్యూ ఓ బృందం సందర్శించారు. ఇక్కడ ఆశ్రమ పాఠశాలలో విద్యా భోధన పై పిల్లలను ప్రశ్నించి ఫలితాలను సమీక్షించారు. అనంతరం వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేసి భోజన సౌకర్యాలను పరిశీలించారు. పిల్లలకు అందించే అన్నిరకాల ఆహార పదార్థాలను రుచి చూసిన వారంతా సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వసతి గృహంలో పరిసరాల పరిశుభ్రత, తరగతి గదులను పరిశీలించి నిత్యం పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయన ఆదేశించారు. పిల్లలకు ఆరోగ్య పరీక్షలు జరిపి నిత్యం ప్రత్యేక శ్రద్ధ తో విద్య నందించాలనిహెచ్ ఎం, సహోపాధ్యాయులకు ఏటిడబ్ల్యూ ఓ ఆదేశించారు. పాఠశాలలో చదివే విద్యార్థుల ఉత్తీర్ణత శత శాతం పొందాలని ఇందుకు పాఠశాల ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో విద్యా భోధన అందించి గుర్తింపు పొందాలని ఆయన ఆదేశించారు.ఈ తనిఖీ లో మఠం భీమవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల హెచ్ ఎం గౌరీ ప్రసాద్, డిప్యూటీ వార్డెన్ వనం చిన్నబ్బాయి, ఏటి డబ్ల్యూ ఓ కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరావు, వినోద్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు .

## జగ్గంపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజాదర్బార్

వెల్లువెత్తిన ప్రజానీకం...





**కాకినాడ జిల్లా డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం యొక్క ప్రజాపాలనకు దర్పణంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. జగ్గంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజాదర్బార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండలంలోని అన్ని గ్రామాల నుంచి అశేష సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఎమ్మెల్యేకు వినతులు అందజేశారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పలు సమస్యలను సత్వరమే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన వినతులను అధికారులు వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని స్వర్ణాంధ్ర టీం ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ ప్రజా దర్బార్ లో పలు గ్రామాల్లో విద్యుత్ సంస్థలైనటువంటి లోవోల్టేజ్, డామేజి పోల్స్, విద్యుత్ వైర్ల సమస్యల ను పరిష్కరించాలని, ఇళ్ల స్థలాల కొరకు, హౌసింగ్ లోన్ల కొరకు, దివ్యాంగుల, వృద్ధాప్య పింఛన్ల కొరకు, రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాలలకు అదునపు తరగతి గదులు నిర్మించాలని, తదితర సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకు సుమారు 300 వరకు ఎమ్మెల్యేకి వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంకి రాంబాబు, ఎండిఓ చంద్రశేఖర్, ఎమ్మార్వో రమేష్, స్వర్ణాంధ్ర టీం, మండలంలోని వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిసెంబర్ 21 పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆహ్వానం పలికిన డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ ఓ ప్రశాంతి



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమం -2025 ఆదివారం రోజున ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొనాలని పెద్దాపురం డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ ఓ ప్రశాంతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రం అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాకినాడ జిల్లా గల అన్ని పల్స్ పోలియో బూత్ లలోనూ, అన్ని ఆరోగ్య ఉప కేంద్రంలో యందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యందు, ఏరియా ఆసుపత్రి యందు మరియు జిల్లా ఆసుపత్రి యందు పల్స్ పోలియో కార్యక్రమం 2025 నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొనాలని ఆహ్వానం పలికామని పోలియో మహమ్మారి నుండి పిల్లలను కాపాడి పోలియో రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె నరసింహా నాయక్, కలెక్టర్ సకిలి సమ్మోహన్ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, అత్తులూరి నాగబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, ఎండిఓ చంద్రశేఖర్, ఎమ్మార్వో రమేష్, రాజపూడి పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ, డాక్టర్ మురళి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజా పావని కి సర్జరీ నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామానికి చెందిన గంజా దుర్గాప్రసాద్ భార్య పావని కి చిన్న మెదడులో రక్తం గడ్డకట్టుకుపోవడంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ వైద్యం చేయడం జరుగుతుంది. గొల్లలగుంట గ్రామ టిడిపి నాయకులు రాయుడు గోవిందు, చింతాకుల ఈశ్వరరావు, గంజా శివన్నారాయణ కలిసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు విషయం తెలియజేయగా ఆయన వెంటనే ముఖ్యమంత్రి కార్యాలయం సంప్రదించి ఆపరేషన్ చేయడానికి ఆర్థిక సహాయం రెండు లక్షల 50 వేల రూపాయలు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఎల్వోసీ లెటర్ తీసుకువచ్చి శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రాయుడు గోవిందుకు, గంజా శివన్నారాయణ లకు ఎల్ వో సి లెటర్ అందజేసి అర్జెంటుగా ఆపరేషన్ నిర్వహించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## గర్భిణీలకు,బాలింతలకు, పిల్లలకు, నాణ్యమైన సేవలు అందించేందుకు 5జీ ఫోన్లు

అంగన్వాడీల్లో విధులు నిర్వహిస్తున్న 240 ఫోన్లు పంపిణీ





**యర్రగొండపాలెం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న అత్యాధునిక సాంకేతిక సామర్థ్యం కలిగిన 5జీ సెల్ ఫోన్లను పట్టణంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా యర్రగొండపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు,త్రిపురాంతకం మండలాల అంగన్వాడీ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న 240 కార్యకర్తలకు ఈ ఫోన్లు పంపిణీ చేశారు.థ్యాంక్స్ సీఎం సార్ అంటూ ప్లే కార్డ్స్ ప్రదర్శించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇచ్చిన సెల్ ఫోన్స్ సరిగా పని చేయకపోవడం వల్ల అంగన్వాడీ సిబ్బంది సేవలు అందించటంలో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కూటమి ప్రభుత్వం గమనించి వారికి వీధులలో సౌలభ్యం కలిగించి సేవలు పారదర్శకంగా అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టి అంగన్వాడీ కార్యకర్తల కష్టాలు తీర్చడాని అన్నారు.ఈ ఫోన్స్ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు,చిన్న పిల్లలకు సమర్థవంతంగా, నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారంలో ఎక్కడ కూడా లోపాలు లేకుండా మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో బండారు శ్రీనివాసులు,సీడీపీవో హేమలత భాస్కర్,ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు,టీడీపీ మండల కన్వీనర్ చిట్యాల వెంగళ రెడ్డి,నాయకులు వేగినాటి శ్రీనివాస్,మాదాల సూర్య నారాయణ,అంగన్వాడీ సూపర్వైజర్లు సుజాత,పద్మావతి,జినికూటి శ్యామ్ బాబు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టండి : మాండ్ర, గిత్త



**నందికొట్కూరు, డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో స్థానిక నేత మాండ్ర శివానందరెడ్డి గృహంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని నిధులను సమర్థవంతంగా వినియోగిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటినుంచే సమన్వయంతో సిద్ధం కావాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, కార్యకర్తల అంకితభావం వల్లే నందికొట్కూరు నియోజకవర్గంలో 20 ఏళ్ల తర్వాత టీడీపీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ కాలంలో ఎన్నో ఇబ్బందులు, కేసులు ఎదురైనా మొక్కవోని ధైర్యం, ఆత్మవిశ్వాసంతో పార్టీని గెలిపించారని ప్రశంసించారు. టీడీపీ కార్యకర్తలు ఎలాంటి ఆపదలో ఉన్నా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద రెడ్డి, సొసైటీ చైర్మన్ మద్దూరు. సర్వోత్తమ రెడ్డి , సత్యం రెడ్డితో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 20-12-2025

## మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ ప్రభుత్వం విరమించుకోవాలి

విద్యార్థులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాయకులు




**కొయ్యూరు(పాడేరు) అల్లూరి జిల్లా డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి విద్యార్థులకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అల్లూరు జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రభుత్వాని హెచ్చరించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలు అన్నిటిని ప్రభుత్వ నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ విద్యని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే చూస్తూ ఊరుకోమని తెలిపారు. పి పి విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీచేసిన జీవలు అన్నింటిని వెనక్కి తీసుకోవాలంటూ హెచ్చరించారు. పి పి విధానం పూర్తిగా విద్యార్థి చదువులకు దూరం చేస్తుందని వెంటనే పిపిపి విధానాన్ని రద్దుచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే ఉద్యమం ఉధృతం చేస్తామని అల్లూరి జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కార్తీక్ శ్రీను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జాన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు వెంకట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కావూరు ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**చెరుకుపల్లి ,డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కావూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. క్రిస్మస్ పండుగ జరుపుకోవడం ఎంత ఆనందంగా ఉందని వైద్యాధికారిని జుబేదా అన్నారు. ఈ సందర్భంగా వైద్యశాల సిబ్బందితో కలిసి క్యాండిల్ వెలిగించి ,క్రిస్మస్ కేకు కట్ చేశారు. అనంతరం ప్రేయర్ చేసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి సమద్, సిహెచ్ఓ వాణి, సూపర్వైజర్లు ,సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరమడుగులలో రైతు వరి కుప్పకు నిప్పు

రెండు ఎకరాల పంట నష్టం బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్న హామీ










**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా వై. రామవరం మండలం దేవరమడుగుల పంచాయతీలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు ఉదయం 5 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని దుండగులు రైతు వరి ధాన్యం కుప్పకు నిప్పు పెట్టిన ఘటన కలకలం రేపింది. ఈ సంఘటనలో దేవరమడుగుల గ్రామానికి చెందిన రైతు జర్తా సోమరాజు (భీమరాజు కుమారుడు) మరియు ఆయన భార్య జర్తా లక్ష్మి సాగు చేసిన సుమారు రెండు ఎకరాల వరి పంట పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కుప్పలో ఉన్న ధాన్యం అంతా కాలిపోయిందని, తమ జీవనాధారమైన పంట నష్టపోయిందని బాధిత రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎన్నో ఆశలతో సాగు చేసిన పంట ఇలా కాలిపోవడం తమను తీవ్రంగా కుదిపేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మండల అధ్యక్షులు పొత్తూరు కాంతారెడ్డి సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకుని బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ దుర్ఘటన పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వం ద్వారా బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అలాగే ఈ ఘటనను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో ఇటువంటి దుండగుల చర్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతూ, బాధిత రైతు కుటుంబానికి తక్షణమే ప్రభుత్వ సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

## స్వామిత్వ కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం



**చెరుకుపల్లి ,డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని నేడు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల, సచివాలయాల సిబ్బందికి స్వామిత్వ కార్యక్రమం పై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో షేక్ మెహబూబ్ సభాని శుక్రవారం తెలిపారు. గ్రామపంచాయతీలో సొంత ఆదాయం పెంపుదలపై సిబ్బందికి దిశా -నిర్దేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ,సర్వేయర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, విధిగా పాల్గొనాలని ఆయన తెలిపారు.

## గిరిజన హక్కులు - చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ఎంపీపీ బడుగు రమేష్ బాబు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం అమలు చేస్తున్న పలు హక్కులు - చట్టాలపై సర్పంచ్ లు, పిసా ప్రేసిడెంట్స్ మరియు పిసా కార్యదర్శులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ బడుగు రమేష్ బాబు అన్నారు. కొయ్యూరు మండలంలో ఉన్న అన్ని పంచాయితీల సర్పంచ్ లు, ప ప్రెసిడెండ్స్, కార్యదర్శులు మరియూ మండల స్థాయి అధికార్ల కు పిసా చట్టం పై ఇంచార్జి ఎంపీడీవో బాల మురళీకృష్ణ, ఎంపీపీ రమేష్ బాబు లు అవగాహన శిక్షణ కల్పించారు .ఈ శిక్షణ లో ఎంపీపీ మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం సహా పలు కీలక చట్టాలపై వివరించారు. ఇంచార్జి ఎంపీడీఓ బాల మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో చట్టాలను సక్రమంగా అమలు చేయడంలో ప్రజాప్రతినిధులు పాత్ర ఏంతో కీలకమని ఆయన అన్నారు.ఈ సమావేశంలో గ్రామాల్లో నాటుసారా తయారీ, విక్రయాలపై కలిగే ఆరోగ్య , సామాజిక దుష్పరిణమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనుమతులు లేకుండా జరిగే మైనింగ్, అక్రమ తవ్వకాలు ఎట్టి పరిస్థితుల్లో చోటు చేసుకోరాదని , గిరిజన భూములు, అటవీ సంపద పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో సర్పంచ్ లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు కోరుప్రోలు వెంకట రమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా కోట ఉ ర ట్ల తాలూకా యూనియన్ గురువారం జరిగిన ఎన్నికల్లో నాతవరం మాకవరపాలెం కోట ఉ ర ట్ల మండలాలకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఏపీ ఎన్జీవో సంఘ సభ్యులు పాల్గొని కొర్రోప్రలు వెంకటరమణ ని నాతవరం ప్రాథమిక ఆరోగ్య విస్తరణ అధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సంఘ సభ్యులు గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు

# క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ లింక్ లను పంపిస్తున్న సైబర్ నేరగాళ్లు, క్లిక్ చేస్తే.. ఖాతా ఖాళీ

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్. ఐపీఎస్



**నందికొట్కూరు డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఫేస్బుక్, వాట్సాప్ మరియు ఇతర సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న మెసేజ్స్ కు స్పందించకండి తెలియని లింకులను,ఏపీకె ఫైల్ లను క్లిక్ చేయవద్దు...సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దు...... జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని ఎప్పటికప్పుడు మారుతున్న సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వారి నేర విధానాన్ని మార్చుకుంటూ ప్రజలను మోసం చెయ్యడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని నంద్యాల జిల్లా ప్రజలు అప్రమతంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ నంద్యాల జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే ఆన్లైన్ షాపింగ్ ప్లాట్ఫారమ్లలో విపరీతమైన విక్రయాలు ప్రారంభమవుతాయని కొంత మందికి క్రిస్మస్ గిఫ్ట్ అంటూ, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ వాట్సాప్ లేదా ఇమెయిల్లో సందేశాలను లింక్ లు వస్తుంటాయని, ఆ లింక్ లను క్లిక్ చేసి మోసపోవద్దు. చిన్నగా %వి%500 గిఫ్ట్ కార్డ్‌ను గెలుచుకోండని వస్తుంటాయని, ఆ లింక్ లపై క్లిక్ చేసిన తర్వాత దానితో ఓ లింక్ కూడా ఉంటుందని, దీనికి ఇచ్చే కాప్షన్ కూడా మిమ్ములను ఆ లింక్ క్లిక్ చేసే విధంగా పురిగొల్పుతుంది.కావున ఎటువంటి పరిస్థితిలలోను అపరిచితుల నుంచి వచ్చిన లింక్ లపై మరియు ఏపీకె ఫైల్ క్లిక్ చేయవద్దని, అదేవిధంగా మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు నంబర్, పాన్‌కార్డ్ ఫోటోలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దు. మీ వ్యక్తిగత వివరాలు మీ ఫోన్ నంబర్ ఆధారంగా మీ బ్యాంక్ ఎకౌంట్ నుంచి డబ్బులు ఖాళీ అవుతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సంబంధిత మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు మరియు మీ దగ్గర లోని పోలీసు స్టేషన్ నంబర్ కు గాని కాల్ చెయ్యాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ **www.cybercrime.gov.in** లో ఫిర్యాదు చేయాలని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ తెలిపారు.

# అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్ట నివారణ:.!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 22 వ తేదీన విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు అన్ని శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చు అని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని అన్నారు. ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పించామని చెప్పారు. గత వర్షాకాలం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురిసి, వరదలు సంభవించాయని తెలిపారు. ముందస్తు అప్రమత్తత, స్పష్టమైన ప్రణాళికలు, విపత్తుల అంచనా, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాల సమన్వయ చర్యలు, అధికార యంత్రాంగం, ప్రజల సహకారం తో ఎటువంటి నష్టాలు లేకుండా వరదలను ఎదుర్కున్నామని వివరించారు. ముమ్మందు కూడా ఎటువంటి నష్టాలు కలుగకుండా సిద్ధంగా ఉన్నామని అన్నారు.

కామారెడ్డి జీఆర్ కాలనీ మరియు కామారెడ్డి పెద్ద చెరువులో ప్రత్యక్షంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. సంబంధిత అన్ని శాఖలు పూర్తి స్థాయిలో పాల్గొని, సమన్వయంతో వ్యాయామాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గారు ఆదేశించారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ, పశుసంవర్ధక శాఖ, సాగునీటి శాఖ, పిహెచ్ఎమ్ఈడీ, పంచాయతీరాజ్, టీజీఎన్పీడీసీఎల్, పోలీస్ శాఖ, రవాణా శాఖ, ఆర్డీవో, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ శాఖల అధికారులు హాజరయ్యారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం...



**వలిగొండ డిసెంబర్ 19. ( అఖండ భూమి న్యూస్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ఆరూరు గ్రామానికి చెందిన పటం వెంకటేశం గురువారం రోజున గుండెపోటుతో మృతి చెందారు. ఆరూరు రజక సంఘం అధ్యక్షులు వెలిమినేటి సంతోష్, శుక్రవారం నాడు వెంకటేశం నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం వారి కుటుంబానికి రజక సంఘం తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంగం ఉపాధ్యక్షులు బాసాని శ్రీనివాస్, గౌరవ సలహాదారులు వెలిమినేటి యాదగిరి, ఎలిమినేటి శ్రీనివాస్, ఎలిమినేటి లచ్చయ్య వెలిమినేటి సాయిలు వెలిమినేటి వెంకటేశం, గోరుగంటి రాజు, వేలిమినేటి రాము, మరియు తదితరులు పాల్గొన్నారు...

## గొంగిడి దంపతుల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు....



**రాజపేట డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మ ఎల్లయ్య శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతుల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు ఆయన మెడలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడానికి నిరసనగా తాను టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎల్లయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగిర్తి గోపి, నాయకులు ఎమ్మె భాస్కర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు....

# నన్ను జర పట్టించుకోండి

-గత మూడు సంవత్సరాలుగా ఒకే చోట నిలబడి ఉన్న..

-వర్షానికి తడిచి, ఎండకు ఎండుతున్న, చలికి వణుకుతున్న..

-గుడ్డ దుమ్ము పట్టి చిరిగిపోయింది, అద్దాలు ధ్వంసం అయ్యాయి.

-పక్క నుంచి వెళుతున్నారు, పట్టించుకోవడం లేదు..

-పెద్దమనిషి పడుతున్న బాధ..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, అతను భారతీయ చరిత్రలో ఒక గొప్ప నాయకుడు, సంఘసంస్కర్త, రాజ్యాంగ శిల్పి, ఆర్థికవేత్త, భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించి, భారతదేశపు మొదటి న్యాయ శాఖ మంత్రిగా పనిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం గత మూడు సంవత్సరాలుగా ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో మూలాన నిలబడి ఉన్న పట్టించుకునే నాథుడే లేడు. వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ, చలికి వణుకుతున్న అంబేద్కర్ విగ్రహానికి కప్పిన గుడ్డ దుమ్ముకొట్టుకుపోయి చిరిగిపోయింది. మూడు సంవత్సరాల నుండి ముగ్గురు కమిషనర్లు మారిన అంబేద్కరు డు నిలుచున్న స్థలం మాత్రం మారడం లేదు. అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ జయంతి వేడుకలకు దళిత సంఘాల నాయకులు, దళిత యువజన సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి ఘనంగా జరుపుకుంటున్నారు. వర్ధంతి వేడుకలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్నారు. అదే అంబేద్కర్ విగ్రహం మున్సిపల్ కార్యాలయంలో ఉన్న అదే అంబేద్కర్ దీనస్థితిలో ఉన్న ఎందుకు పట్టించుకోవడంలేదని అంబేద్కరుడు ప్రశ్నిస్తున్నాడు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ...



**వలిగొండ డిసెంబర్ 19.( అఖండ భూమి న్యూస్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ఆరూరు గ్రామానికి చెందిన పటం వెంకటేశం గురువారం రోజున గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్ రెడ్డి శుక్రవారం నాడు వెంకటేశం నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం వారి కుటుంబానికి 5000 రూపాయలు మరియు యువ నాయకులు చిట్టెడి అభిజిత్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆరూరు గ్రామ మదర్ డైరీ చైర్మన్ నిమ్మల స్వామి, జాడ నవీన్, ఆముదం గణేష్,భోగారం దాసు,మెరుగు ప్రమోద్ కుమార్ మైనార్టీ నాయకులు ఎండి పజల్, తదితరులు పాల్గొన్నారు..

## అంధుల సదస్సులో వారి చట్టాలపై అవగాహన కల్పించిన

- హైకోర్టు న్యాయవాది బాదావత్ వీరన్న







**పాల్వంచ, డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** మరియు జి హ్యూమన్ రైట్స్ మరియు యాంటీ కరప్షన్ అసోసియేషన్ తెలంగాణ లీగల్ సెల్ వైస్ చైర్మన్ బాదావత్ వీరన్న ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కరకగూడెంలో అంధుల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో అంధులు అనేక ఇబ్బందులకు,రుగ్మతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొన్ని సందర్భాలలో సాటి మనుషులు వీరిపై జాలి చూపకపోవడం చాలా బాధాకరమని,అలాగే ప్రభుత్వం కూడా వీరిని చూస్తున్నారని,భారత రాజ్యాంగం అందుల కొరకు ప్రత్యేక చట్టాలను ఏర్పాటు చేసిందని ఆ చట్టాలను ప్రభుత్వాలు పగడ్బందీగా అమలు చేయాలని, ప్రతి ఒక్క అంధ వికలాంగుడు వారి కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మానవ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల చైర్మన్ మిట్టపల్లి నరేందర్ ను ఘనంగా సన్మానించారు. సదస్సుకు హాజరైన వికలాంగులకు భోజన సదుపాయంతో పాటు గిఫ్ట్ లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాచలం వికాస్ వికలాంగుల పాఠశాల ఉపాధ్యాయులు, కొత్తగూడెం గౌతమి వికలాంగుల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత గ్రామంలో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, ప్రజల మన్ననలను పొందిన ఉమేష్....






**రాజపేట డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** తాను పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే కార్యక్రమానికి ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ ఉమేష్ ఎక్కలదేవి శ్రీకారం చుట్టారు. హంస హోమియోపతి మెడికల్ కాలేజీ, హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం నాడు రాజపేట గ్రామంలో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమంలో హంస హోమియోపతి మెడికల్ కళాశాల, హాస్పటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎండి డాక్టర్ ఉమేష్ ఎక్కలదేవి పాల్గొని వివిధ రకాల వ్యాధులకు చెందిన 500 మంది రోగులకు ఉచితంగా సలహాలు, హోమియో మందుల పంపిణీ, రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు చేశారు. ప్రత్యేక వైద్య నిపుణుల బృందంతో ఈ పరీక్షలను నిర్వహించారు. రెండు రోజులుగా వైద్య విద్యార్థుల ఇంటింటి సర్వే నిర్వహించి, తగు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కోయ మధు, ఉపసర్పంచ్ కేదారిలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ హంస హోమియోపతి మెడికల్ కళాశాల, హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. రాజపేటలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడాన్ని వారు అభినందించారు. డాక్టర్ శ్రీనివాస్ బాబు, మస్తాన్ వాలి, డాక్టర్ నిరీక్షణ, డాక్టర్ సరిత, డాక్టర్ శ్వేతలతో పాటు 100కు పైగా పీజీ విద్యార్థులు, ఇంటర్న్స్, ఫైనల్ ఇయర్ విద్యార్థులు ప్రజలకు సేవలు అందించారు. గ్రామానికి చెందిన డాక్టర్ ఉమేష్ ఎక్కడ దేవి తన మిత్రుడు ఉప్పల రమేష్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. వైద్య శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సేవలను మరింత కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు ఎర్రగోకుల జస్వంత్, రేగు సిద్ధులు, గుర్రం నరసింహులు, ఎర్రగోకుల నాగార్జున, శంకర్, సంపత్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

శనివారం 20-12-2025

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి...

ఎస్ పి ఈ యాక్ట్ 1976 చట్టాన్ని పునరుద్ధరించాలి..

సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్..



**డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ (టి ఎం ఎం ఎస్ ఆర్ యు) కామారెడ్డిశాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ (ఎస్ పి ఈ యాక్ట్ 1976) ని పునరుద్ధరించాలని ఈ రోజు కామారెడ్డి కార్మిక శాఖ కార్యాలయం(కలెక్టర్ కార్యాలయం మెయిన్ గేటు) ముందు మెడికల్ %డ% సేల్స్ రిప్రెజెంటేటివ్స్ ధర్నా శుక్రవారం నిర్వహించారు. 4 కొత్త కార్మిక చట్టాల వలన దేశం లో ఉన్న కార్మిక వర్గానికి మరియు మెడికల్ %డ% సేల్స్ రిప్రెజెంటేటివ్స్ తీవ్ర అన్యాయం జరుగుతుందని, యూనియన్ ఏర్పాటు చేసుకొనే హక్కు ని, న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసే హక్కును కూడా కాలరాసేలా ఈ చట్టాలు ఉన్నాయని అన్నారు. మెడికల్ %డ%సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కోసమే ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ (ఎస్ పి ఈ ) యాక్ట్ 1976 కూడా రద్దు చేయడంతో దేశ వ్యాప్తంగా పని చేస్తున్న మెడికల్ రిప్రెజెంటేటివ్స్ కి ఫారం ఏ లో అప్పాయింట్మెంట్ లెటర్ రాకపోవడం,కనీస వేతన చట్టం, బోనస్ చట్టం, గ్రాట్యుటీ చట్టం, ఇలాంటి ఎన్నో చట్టాలు అమలు ప్రశ్నార్ధకంగా మారుతుందని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ (ఎస్ పి ఈ యాక్ట్ 1976) ని యాదవిధిగా అమలు పరిచేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని, అలాగే ఈ చట్టాలు తయారు చేసే సమయం లో యూనియన్ గా తామిచ్చిన సలహాలు, సూచనలు పొందుపరచాలని, అన్నారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఈ కొత్త చట్టాలకు అనుగుణంగా రూల్స్ రూపొందిస్తే సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ (ఎస్ పి ఈ) యాక్ట్ 1976 చట్టం ఆధారంగా తాము గత ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకొని వాటిని యధావిధిగా పొందు పరచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకట స్వామికి జిల్లా కార్మిక శాఖ అధికారుల ద్వారా వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని, అన్నారు. నిన్న అనగా డిసెంబర్ 18న కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ (ఎస్ పి ఈ ) యాక్ట్ 1976 చట్టాన్ని పునరుద్ధరించాలని, మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కి చట్ట భద్ధమైన పని విధానాలను రూపొందిచాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ (టీ ఎం ఎస్ ఆర్ యు) ఆధ్వర్యంలో వేలాది మందితో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ కుమార్, రాష్ట్ర %డ% సబ్ యూనిట్ నాయకులు కామారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ రవీంద్ర చారి ,. ఉపాధ్యక్షులు మహేంద్ర రెడ్డి. సెక్రెటరీ ప్రేమ్ కుమార్. జాయింట్ సెక్రెటరీ సంతోష్ కోశాధికారి జన్రాజ్ 120 మంది మెడికల్ రిప్రెజెంటేటివ్స్ పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యానికి కాంగ్రెస్ పునాది: మంత్రి పొంగులేటి

- కొత్తగూడెంలో ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధుల అభినందన సభ

- జిల్లాలో 70 శాతం పంచాయతీలు క్లీన్ స్వీప్..

శ్రేణుల్లో ఉత్సాహం

**కొత్తగూడెం, డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని,ఇది ఇందిరమ్మ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు అన్నారు.కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన 400 మందికి పైగా సర్పంచులను, వేలాది మంది వార్డు సభ్యులను మంత్రి గారు శాలువాలతో సత్కరించి అభినందించారు. సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ...రాజకీయాల్లో ఏ పార్టీ జెండా ఎగరాలన్నా,ఏ నాయకుడి భవిష్యత్తు మారాలన్నా దానికి గ్రామ స్థాయి కార్యకర్తలే పునాది అని కొనియాడారు. గత పదేళ్లలో మునుపటి ప్రభుత్వం అప్రజాస్వామికంగా,కుట్రలతో వ్యవహరించిందని,కానీ తమ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించి గ్రామ స్థాయి నాయకత్వాన్ని బలపరిచిందని పేర్కొన్నారు. “భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70 శాతానికి పైగా స్థానాల్లో మూడు రంగుల జెండాను రెపరెపలాడించిన ఘనత మీదే” అని ఆయన ప్రజాప్రతినిధులను ఉద్దేశించి అన్నారు.పంచాయతీ ఫలితాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఓటమిని జీర్ణించుకోలేక గులాబీ పార్టీ పత్రికల్లో అంకెల గారడీ చేస్తూ ప్రజలను మసిపూసి మారేడుకాయ చేయాలని చూస్తోందని ఎద్దేవా చేశారు.నిజాయితీగా గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితం పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితమే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో మిత్రపక్షం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని పొంగులేటి స్పష్టం చేశారు. “మీ శీనన్నగా నేను ఉన్నాను.. ఏ ఒక్క కార్యకర్తకు చిన్న నొప్పి తగిలినా అండగా ఉంటా” అని భరోసానిచ్చారు.తృటిలో ఓడిపోయిన అభ్యర్థులను కూడా ఆదుకుంటామని,క్రిస్మస్



పండుగలోపే ప్రతి నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గెలిచిన వారిని గౌరవించుకుంటామని ప్రకటించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని మంత్రి పునరుద్ఘాటించారు. గడిచిన రెండేళ్లలో చేసిన సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి సోపానాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నగారు, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ (భద్రాచలం), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), కోరం కనకయ్య (ఇల్లందు), ఆదినారాయణ (అశ్వారావుపేట),రాంరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పని హక్కు పాలకుల దయ పై ఆధారపడి ఉండాలేనా....

మోడీ ప్రభుత్వానికి కార్పోరేట్ శక్తుల ప్రయోజనాలు తప్ప, దేశ ప్రజల ప్రయోజనాలు పట్టవా....

జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి....

సిపిఎం డిమాండ్...

**భువనగిరి డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారధ్యమయిస్తున్న నరేంద్ర మోడీ విధానాల వలన రోజురోజుకు భారతీయ ప్రజాస్వామ్యానికి పాడు కాలం దాపురించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం నాడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ, విభజి రామ్ జి బిల్లును వ్యతిరేకిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముందు సిపిఎం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన బిల్లు ప్రజలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదలకు నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాల వలన గడ్డు రోజులు వచ్చాయని అన్నారు. హక్కుగా ఉన్న చట్టాన్ని పని కోసం పాలకుల దయ మీద ఆధారపడే విధంగా జి రామ్ జి 2025 పథకం తీసుకురావడానికి ఆయన తప్పుపట్టారు. గ్రామీణ పేదల జీవనోపాధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని మారుస్తూ పార్లమెంటులో ఏకపక్షంగా తనకు నచ్చిన బిల్లును ఆమోదింప చేయడం అత్యంత నమానుష సంఘటనగా అభివర్ణించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి, గాంధీ పేరును మార్చి రాముడి పేరు పెట్టి పేదల పొట్ట కొట్టేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ బిల్లుతో వ్యవసాయ కూలీలు, పేదలు నష్టపోయే పరిస్థితి ఉన్నదని ఆందోళన





వ్యక్తం చేశారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎందుకు రద్దు చేశారో మోడీ ప్రభుత్వం దగ్గర స్పష్టత లేదని అన్నారు. నూతన బిల్లు ఉన్న ఉపాధిని లేకుండా చేస్తుందని చెప్పారు. వ్యవసాయ సీజన్లో రైతులకు కూలీల కొరత లేకుండా అని మోడీ ప్రభుత్వం రైతుల ముసుగు తగిలించారని ఆరోపించారు. గతంలో 90% ఉపాధి హామీ పనుల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి, 10% వాటా రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యత ఉండేదని కానీ నూతన పథకంలో 40% వాటా రాష్ట్రాలు ఇవ్వాలని చెప్పడం కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని కుట్రలో భాగంగానే రూపొందించారని మండిపడ్డారు. ఉపాధి హామీ పనులను నాలుగు రకాలుగా విభజించి కోట్ల రూపాయల పనులను చేర్చారని తెలిపారు. ఈ పనులను మొత్తం కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే ఆయా రాష్ట్రాలలో ఎక్కువ వేతనాలు ఉంటే అదే కనీస వేతనాలు గా ఉండాలని గతంలో ఉన్న చట్టాన్ని నూతన బిల్లులో తొలగించడం సమంజసం కాదని అన్నారు. ద్రవయోర్పణం ఆధారంగా పెరగాలని ఉన్న నిబంధన ఇప్పుడు తొలగించారని గుర్తు చేశారు. ఆధార్ నిబంధన కచ్చితంగా అమలు చేయడం లేదని దేశ అత్యున్నత న్యాయస్థానానికి చెప్పినప్పటికీ ప్రస్తుతం ఉపాధి హామీ పనికి ఆధార్ లింకు, కొలతలతో వేతనాలు చెల్లిస్తూ, రెండు పూటలా హాజరు, కేవైసీ చట్ట విరుద్ధంగా పెట్టారని ఆందోళన చేస్తుంటే ప్రస్తుతం బయోమెట్రిక్, ఏఐ, జీపీఎస్ ను చట్టబద్ధం చేయడం ఉపాధి హామీ పథకం నుండి పేదలను దూరం చేయడం తప్ప మరొకటి కాదని చెప్పారు. ఇప్పటివరకు పంచాయతీల ప్రధాన పాత్ర ఉపాధి హామీ పథకంలో ఉండేదని ప్రస్తుతం అన్ని అధికారులు కేంద్రానికి ఉండే విధంగా రూపొందించడం వలన ఉపాధి హామీ కూలీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ సోషల్ ఆడిట్ కూడా మనుషులు కాకుండా టెక్నాలజీతో చేస్తామని ప్రభుత్వం చెబుతుందని దీనివలన ఎవరికి ప్రయోజనం ఉంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 2025 ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకొని, 2005 చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, నాయకులు దయ్యాల నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, చీమల కొండూర్ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, లావుడియా రాజు, ఎండి సలీం, కొండమడుగు నాగమణి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు....

# ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, సంక్షేమ పథకంగా మార్చే మోడీ చర్యలను తిప్పి కొట్టండి




పని హక్కు పై బిజెపి ప్రభుత్వ దాడిని వ్యతిరేకించండి....

సిపిఎం పిలుపు....

**ఆత్మకూరు ఎం డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం 2005ను రద్దు చేస్తూ మోడీ ప్రభుత్వం 2025 పేరుతో 197 బిల్లును తీసుకురావడానికి వ్యతిరేకంగా ప్రజలు ముక్తకంఠంతో తిప్పికొట్టాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలను వెంటనే విరమించుకొని, ప్రజలందరికీ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పని హక్కు పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఉద్యమించాలని కోరారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన అజీవిక మిషన్ గ్రామీణ ఉపాధి బిల్లును ఆయన తప్పుపట్టారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎందుకు రద్దు చేయబోతున్నారో మోడీ ప్రభుత్వం దగ్గర స్పష్టత లేదని ఆరోపించారు. కొత్త బిల్లు ద్వారా ప్రజలకు ఉన్న ఉపాధి లేకుండా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ సీజన్లో రైతులకు కూలీల కొరత లేకుండా అనే రైతుల ముసుగు తగిలించి, ప్రజలకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుండి జూన్ 20 వరకు 75 శాతానికి పైగా జరుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ పనులు పెద్దగా లేని సమయంలో రైతులకు ఎంఎస్పి, పంట పెట్టుబడి నుండి తప్పించుకోవడానికి కాదా అని నిలదీశారు. ఇప్పటివరకు 90 శాతం ఉపాధి హామీ పనులకు కేంద్ర ప్రభుత్వం, 10 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం ఉండేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన సవర్ణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 40% వాటా ఇవ్వాలని చెప్పడం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగమేనని ఆరోపించారు. రాష్ట్రాలపై ఆర్థిక భారం వేయటం ఎందుకని నిలదీశారు. పనులను నాలుగు రకాలుగా విభజించి కోట్ల రూపాయల పనులను చేర్చారని, ఈ విధంగా చేర్చడం ద్వారా యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఉపాధి హామీ పథకంగా మార్చడం కోసమేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రాలలో ఎక్కువ వేతనాలు ఉంటే అవే కనీస వేతనాలుగా ఉండాలని గత చట్టం చెబుతుంటే, తన బిల్లులో ఆ అంశాన్ని తొలగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆధార్ నిబంధన కచ్చితంగా అమలు చేయడం లేదని సుప్రీంకోర్టుకు స్పష్టం చేసి ఇప్పటికీ ఉపాధి హామీ పథకానికి ఆధార్ లింకు, కొలతలతో వేతనాలు ఇస్తూ, రెండు పూటల హాజరు, కేవైసీ చట్ట విరుద్ధంగా పెట్టారని ఆందోళనకు చేస్తుంటే ప్రస్తుతం బయోమెట్రిక్, ఏఐ, జీపీఎస్ ను చట్టబద్ధం చేయడం ద్వారా పేదలను ఉపాధి నుండి దూరం చేయడం కాదా అని అన్నారు. ఇప్పటివరకు పంచాయతీలు ప్రధాన పాత్ర ఉపాధి హామీ పథకంలో ఉండేవని నూతన చట్టం ద్వారా అధికారాలు కేంద్రానికి ఉంటాయని తెలిపారు. సోషల్ ఆడిట్ కూడా మనుషులు కాకుండా టెక్నాలజీతో చేస్తామని ప్రభుత్వం చెబుతుందని ఈ విధానం వలన ఎవరికి ఉపయోగం ఉంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ నిధులతో ఎస్సీ, ఎస్టి, ఇతర వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం ఇస్తున్న భూముల అభివృద్ధి, కాలనీల అభివృద్ధి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నివాస ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ఉపాధి నిధులు మంజూరు చేస్తూ, పనులు చేపట్టడం జరిగేదని ప్రస్తుతం వాటి ప్రస్తావనలే లేకుండా నూతన చట్టాన్ని రూపొందించడం వలన గ్రామీణ ప్రాంతాలు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, పట్టణ కార్యదర్శి రాసమల్ల సత్తయ్య, మండల నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, యాస సుదర్శన్ రెడ్డి, బీరయ్య, యాస రామలింగారెడ్డి, ఏపూరి బుగ్గ రాములు, తదితరులు పాల్గొన్నారు....

## పాఠశాలల సమయపాలన మార్చాలి....



**హైదరాబాద్ డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** తెలుగు రాష్ట్రాలలో చలి తీవ్రత వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయాన్నే స్నానం చేసి పాఠశాలలకు వెళ్లే క్రమంలో చలి గాలులు విస్తృతంగా వేయడంతో విద్యార్థులు అశ్వస్థతకు గురవుతున్నారు. జలుబు, దగ్గు, జ్వరాలతో అల్లాడిపోతున్నారు. దీంతో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సమయపాలన మార్చారు. అదే తరహాలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న జిల్లాల్లో కూడా సమయపాలన మార్చాలని ప్రజలు కోరుతున్నారు....

## నేతాజీ యువజన మండలికి ఐమాక్స్ లైట్లు అందజేసిన మాజీ సర్పంచ్....



**ఆత్మకూర్ ఎం డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని యువత పోలీసు, ఆర్మీ ఉద్యోగ సాధన, క్రీడలలో ముందు ఉండేందుకు చీకట్లో సాధన చేయడాన్ని గమనించిన ఆత్మకూరు ఎం మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ శుక్రవారం నాడు ఒక లక్ష పదివేల రూపాయల గల ఐమాక్స్ విద్యుత్ స్తంభాలు, లైట్లను నేతాజీ యువజన మండలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు తన వంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నేతాజీ యువజన మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు....

## మాజీ సీఎం, జాతీయ ఆర్చరీ కమిటీ బృందాన్ని సన్మానించిన తిరుమల్ గౌడ్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ. జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి, జాతీయ ఆశ్చర్య అసోసియేషన్ అధ్యక్షుడు అర్జున్ ముండాతో పాటు జాతీయ, రాష్ట్ర అర్చరీ కమిటీ బృందాన్ని శుక్రవారం దోమకొండ గడికోటలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు, కామారెడ్డి జిల్లా అర్చరి అసోసియేషన్ అధ్యక్షుడు తీగల తిర్మల్ గౌడ్ సన్మానించారు. హైదరాబాద్లో గురువారం జాతీయ అర్చరీ పోటీలు ముగిసిన అనంతరం దోమకొండ గడీ కోటలో సంస్థానాధీశుల వారసులు కామినేట్ అనిల్ కుమార్ ఆహ్వానం మేరకు రాత్రి వారందరూ బస చేశారు. శుక్రవారం ఉదయం వారందరూ గడి కోట సందర్శన సమయంలో తిర్మల్ గౌడ్, వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ సీఎం అర్జున్ ముండా దంపతులతో పాటు జాతీయ అర్చరీ డైరెక్టర్ ప్రీమిలేయర్ కామినేని అనిల్ కుమార్, జాతీయ అర్చరీ కమిటీ ఉపాధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి, గురుం, కోశాధికారి జోరిస్ పాల్, సుమంత్ మహతి, అరవింద్, ఒలంపిక్ ఛాంపియన్ ప్లేయర్ దోలా బెనర్జీ లతోపాటు పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో దోమకొండ ఆర్చర్ అకాడమీ కోచర్ ప్రతాప్ దాస్, గడికోట ట్రస్టు సీనియర్ మేనేజర్ బాబ్జి, స్థానిక నాయకులు కుమ్మరి రాజు, నయీం తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, క్రిమిసంహారక మందుల కొనుగోలు కోసం రూపొందించిన పథకంపై రైతులకు అవగాహన





**ఆలేరు డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** రైతులకు సరిపోను ఎరువులు, క్రిమిసంహారక మందుల కొనుగోలు కోసం ప్రభుత్వం రూపొందించిన పథకంపై శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి శివకుమార్ మాట్లాడుతూ ఎరువుల పంపిణీలో పారదర్శక కోసం, యూరియా కంపెనీలో గత సీజన్లో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఎరువుల యాప్ ను రూపొందించి, యూరియా సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ యాప్ లో రైతులు తమ నివాసం ముందే యూరియా బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా సరే రైతులు యూరియా బుక్ చేసుకుని, తమ అవసరాల కోసం వినియోగించుకునే వెసులుబాటును ఈ యాప్ ద్వారా పొందవచ్చునని చెప్పారు. మొత్తం రాష్ట్రంలో ఎన్ని యూరియా బస్తాలు ఉన్నాయి, జిల్లాల వారీగా ఎన్ని యూరియా బస్తాలు ఉన్నాయి, ఎరువుల దుకాణాల వారీగా యూరియా బస్తాల వివరాలను ఈ యాప్ ద్వారా రైతులకు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ యాప్ ద్వారా పారదర్శకత పెరగడమే కాకుండా రైతులకు యూరియా ఎక్కడ అందుబాటులో ఉంటుందో తక్షణమే తెలుస్తుందని అన్నారు. ఈ యాప్ ను రైతులు వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ వింటూ డైరెక్టర్ మల్లేశం, రైతులు మాధవరెడ్డి, వేణుగోపాల్, నరసింహులు, పాపయ్య, సురేందర్ రెడ్డి, రాజు, ఎరువుల దుకాణాల నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు....

## ఎరక్క పోయి వచ్చాను -ఇరుక్కుపోయాను

-బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తా ప్రగల్భాలు పలికి..?

-బిజెపి పార్టీ సభ్యత్వానికి - స్టేట్ కౌన్సిల్ పదవికి రాజీనామా చేసి..?

-ఆగస్టు 25న కార్లలో భారీ ర్యాలీగా వెళ్లి..

-కేటీఆర్ సమక్షంలో కారెక్కిన విజయభారతి..?



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కీ”శే”లు ఆలూరు గంగారెడ్డి కుమార్తె విజయభారతి బిజెపి పార్టీ సభ్యత్వానికి, స్టేట్ కౌన్సిల్ పదవికి రాజీనామా చేసి ఆగస్టు 25న ఆర్మూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కార్లలో హైదరాబాద్కు భారీ ర్యాలీగా వెళ్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం విజయభారతి మాట్లాడుతూ జీవన్ రెడ్డి సహకారంతోనే పార్టీలో చేరినట్లు వెల్లడించి, స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచేలా కృషి చేస్తానని, పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని మాజీ మంత్రి ఇంద్ర సబితా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, తాటికొండ రాజయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, సీనియర్ నాయకులు ఎల్ఎంబి రాజేశ్వర్, తుల ఉమా, రాజారామ్ యాదవ్ సమక్షంలో హామీ ఇచ్చి చివరికి స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కనిపించకుండా పోయారు. జీవన్ రెడ్డి రెండు సంవత్సరాల అనంతరం నియోజకవర్గంలో పర్యటించి నాయకులు, కార్యకర్తలకు నేనున్నానని భరోసా ఇచ్చి ధైర్యాన్ని నింపారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచులు గ్రామం అభివృద్ధి కావాలంటే అధికార పార్టీ కాంగ్రెస్ లో చేరితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని కొందరు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో విజయభారతి పంచాయతీ ఎన్నికల్లో పర్యటించకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ మూడవ స్థానానికి పడిపోయిందని సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు చెప్పుకుంటున్నారు.

**విజయభారతి ఏ పార్టీ వైపు**

అటు బిజెపి పార్టీలో ఇమడలేక, బిఆర్ఎస్ పార్టీలో చేరిన విజయభారతి మళ్లీ ఏ పార్టీలో చేరుతుందోనని ఆర్మూర్ నియోజకవర్గంలో జోరుగా చర్చ జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటారా లేక మళ్లీ బిజెపి పార్టీలోకి వెళ్తారా అని నియోజకవర్గం ప్రజలు చర్చించుకుంటున్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి
శనివారం 20-12-2025

## గతంలో భార్య ఏకగ్రీవ ఎంపిటిసి, ప్రస్తుతం భర్త అత్యధిక మెజార్టీతో గెలిపించిన సర్పంచ్....



**ఆలేరు డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన జూకంటి అనిల్ సతీమణి అనిత గతంలో ఏకగ్రీవ ఎంపీటీసీ సభ్యురాలుగా ఎన్నిక కాగా, ప్రస్తుతం అనిల్ వెయ్యి మూడు ఓట్ల భారీ మెజార్టీతో సర్పంచుగా విజయం సాధించారు. ఈ సందర్భంగా అనిల్ అఖండ భూమిని న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ జర్నలిస్టుగా మండలంలోని అన్ని గ్రామాలతో పాటు తన గ్రామం పై తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు. తన భార్య ఎంపిటిసి సభ్యురాలుగా ఉన్న సమయంలో గ్రామానికి చేసిన సేవలే నన్ను భారీ మెజార్టీతో సర్పంచిగా విజయం సాధించేందుకు దోహద పడిందని అన్నారు. తమ కుటుంబానికి గ్రామ ప్రజలు అందిస్తున్న ఆదరాభిమానాలను ఎన్నటికీ మర్చిపోమని చెప్పారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## ఈనెల 21న జరుగు కరాటే,యోగ బహుమతులను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్




**బెల్లంపల్లి డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఈనెల 21 ఆదివారంన ఉదయం 9 గంటలకు స్థానిక త్రినేత్ర ఫంక్షన్ హాల్ లో జరుగు(టోల్గేట్ సోమగూడెం) నేషనల్ లెవెల్ యోగ అలాగే కరాటే పోటీలకు సంబంధించిన బహుమతులను శుక్రవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... ఇట్టి యోగ, కరాటే పోటీలకు ఆసక్తిగల యువతీ యువకులు విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క యోగ కరాటే కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయగలరని వారు కోరారు.దూర ప్రాంతాలనుండి వచ్చే వారికీ,అలాగే విద్యార్థిని విద్యార్థులకు యువతి యువకులు అందరికీ భోజన వసతి కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో రేవల్లి రాజలింగు,కొంపెల్లి రమేష్,బర్ల సదానందం,మద్ది శంకర్,శివ మహేష్,జుల శ్రీనివాస్,శిరీష,జై, రాజారమేష్,సుమంత్ ప్రశాంత్ గౌడ్ నిర్వాహకులు ఎనగందుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...

## టిపిసిసి అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్....



**ఆలేరు డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సురేష్ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలను తీసుకువచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే ఐలయ్యను మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు. ఇదే తరహాలో రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు....

## రాష్ట్ర రథసారధి రామచంద్రారావు కు ఘన స్వాగతం

-భాజపా నాయకులు, కార్యకర్తలు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు రాష్ట్ర అధ్యక్షులయ్యాక మొట్టమొదటిసారి నిర్మల్ జిల్లా పర్యటనకు వెళ్తున్న రామచంద్రారావును శుక్రవారం ఆర్మూర్ పట్టణంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, సీనియర్ నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి, అల్జాపూర్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, పోల్కం వేణు, పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్, బండ్లపల్లి నర్సారెడ్డి, ప్రసన్న గౌడ్, కుమార్, అరుణ్ కుమార్ వివిధ జిల్లాల నాయకులు, తదితరులు ఘన స్వాగతం పలికారు.

## భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రసన్న సందీప్ రెడ్డి దంపతులు....



**రాజపేట డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కేంద్రంలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాత శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి పరమశివుడికి లఘున్యాస పూర్వకశత రుద్రాభిషేకం, పంచామృత పలరస అభిషేకాలు, అలంకరణ, భజన, సంకీర్తన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న సందీప్ రెడ్డి దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ పర్యవేక్షణలో ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని చిట్టి సభ్యుల దాతల సహకారంతో నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, ఆశీర్వచన కార్యక్రమాలను నిర్వహించారు....

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పున్నములను కలిసిన బీర్ల





**ఆలేరు డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** ఆలేరు నియోజకవర్గంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లను శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలసి శాలువాలు కప్పి, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఆలేరు నియోజకవర్గంలో 80% సర్పంచ్ అభ్యర్థులను గెలిపించినందుకు,రేవంత్ రెడ్డి బీర్ల అయిలయ్య అభినందించారు.....

## సకాలంలో విధులకు హాజరుకాని వైద్యాధికారి



కలెక్టర్ స్పందించి, చర్యలు తీసుకోవాలి....

**రాజపేట డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి సకాలంలో వీధులకు హాజరు కావడం లేదని హాస్పిటల్కు వైద్యం కోసం వచ్చిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నాడు ఉదయం 10 గంటల వరకు కూడా డాక్టర్ రాకపోవడంతో వైద్యం కోసం వచ్చిన పేషెంట్లు నిరీక్షించి, ప్రైవేట్ హాస్పిటల్లో వైద్య పరీక్షల కోసం వెళ్లారని తెలిపారు. నీ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి, సమయపాలన పాటించని సదర్ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. డాక్టర్ తో పాటు మరికొందరు సిబ్బంది కూడా విధులకు సక్రమంగా హాజరు కావడంలేదని ఆరోపించారు. ఈ విషయంపై డాక్టర్ను వివరణ కోరె ప్రయత్నం చేయగా అందుబాటులో లేరు....

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని కలిసిన సర్పంచ్...!

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**చండూరు మండలం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం గుంద్రపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉజ్జిని ఉషా అనిల్ రావు గురువారం మాజీ విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పాటు పలువురు వార్డు సభ్యులు, బి.ఆర్.ఎస్ నాయకులు జగదీష్ రెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు యేత్తపు మధుసూదన్ రావు, మాజీ కౌన్సిలర్ అన్నేపర్తి శేఖర్, టేకుల వినోద్ రెడ్డి, బోడ. శ్రీకాంత్, పెండ్యాల ఉపేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వ కుట్రలు



సిపిఎం, ప్రజా సంఘాల నాయకుల ఆరోపణ..

2025 ఉపాధి హామీ చట్ట సవరణ ప్రతుల దగ్ధం...

**ఆలేరు డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని సిపిఎం జిల్లా నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు ఆరోపించారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 2025 ఉపాధి హామీ చట్ట సవరణలు వ్యతిరేకిస్తూ, చట్ట సవరణ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలుగా అధికారం చేపట్టిన నాటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని నేరుగార్చడం కోసం అనేక కుట్రలు, కుతంత్రాలు పన్నుతోందని ఆరోపించారు. 2005లో కమ్యూనిస్టు పార్టీల పోరాటంలో భాగంగా పేదలకు పనైనా చూపండి, తిండైనా పెట్టండి అనే నినాదంతో దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనల ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వామపక్షాల పోరాట ఫలితంగా నాటి యుపిఏ ప్రభుత్వం తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల నుండి వలస వెళ్లే కార్మికులు తమ సొంత గ్రామంలోనే ఎంతో కొంత పని వెసులుబాటు కలిగి, కలోగంజో తాగే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సంవత్సరానికి 100 రోజుల గ్యారంటీ పని కలిగించాలని చట్టంలో ఉన్నప్పటికీ బిజెపి ప్రభుత్వం నుండి 50 నుండి 60 రోజులు మాత్రమే పని కల్పించిందని ఆరోపించారు. పాత చట్టంలో యంత్రాల ద్వారా పనిచేసే విధానం 10 శాతానికి మించొద్దని స్పష్టంగా ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం నూతన చట్టంలో 60 శాతానికి పెంచడం ద్వారా పేద ప్రజల నోటికాడి బొక్క గుంజుకోవడమే అవుతుందని విమర్శించారు. యంత్రాలలో పని చేయించే అవకాశం ఉన్నప్పుడు పేదలకు పని ఎలా దొరుకుతుందని ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. గత 2005 చట్టంలో ఉపాధి హామీ వెచ్చించే ఖర్చులలో 10% రాష్ట్ర వాటా, ముంబై శాతం కేంద్రం భరించాలని స్పష్టంగా ఉన్నప్పటికీ నూతనంగా తీసుకువచ్చిన చట్టంలో రాష్ట్రం వాటా 40%, కేంద్రం వాటా 60 శాతానికి నిర్ణయించడం వలన రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని ముందుకు తీసుకువెళ్లి, పేదలకు పని కల్పించే పరిస్థితి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సూచించే భారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేవు అని అనేక రాష్ట్రాలు స్పష్టంగా చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ముందుగా ఈ చట్ట సవరణ చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. చట్ట సవరణ పై పార్లమెంటు స్థాయి కమిటీ నియమించి చర్చించాలని ప్రతిపక్షాలు సూచించినప్పటికీ, బిజెపి ప్రభుత్వం నియంతృత్వ పద్ధతిలో చట్ట సవరణ చేశారని ఆరోపించారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఈ పథకాన్ని గార్సే వారసులైన బిజెపి పాలకులు మార్చడంలో ఆశ్చర్యం ఏమీ లేదని అన్నారు. ఈ పథకం యొక్క స్ఫూర్తి, లక్ష్యం దెబ్బ తినే విధంగా రూపొందించి, పేదల కడుపు కొడితే రానున్న రోజులలో ఉపాధి హామీ ద్వారా మనకు పొందిన కోట్లాది కుటుంబాలు బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్, చంద్రశేఖర్, వడ్డేమాన్ బాలరాజు, సుదగాని సత్య రాజయ్య, తాళ్లపల్లి గణేష్, బొప్పిడి యాదగిరి, కాసుల నరేష్, యాసారపు ప్రసాద్, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, కారే రాజు, బర్ల సిద్ధులు, ఎండి ఖలీల్, ఎండి అఖిల్, ఘనగాని రాజు, మోరిగాడి అంజయ్య, అశోక్, మద్దేబోయిన ఉప్పలయ్య, సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు....

## రైతుల గోసలని బిజినెస్ చేసుకుంటున్న మంజిత్ పత్తి మిల్లు...!

**చండూరు మండలం డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలో మంజిత్ పత్తి (కాటన్)మిల్లులో మిల్లు యజమాని నీమజా చెప్పిన విధంగానే వారికి నచ్చిన పత్తిని స్లాట్ బుక్ అయిన తర్వాత కూడా మిల్లుకు తీసుకువెళ్లిన అక్కడ దిగుమతి చేసుకొని దుర్భాగ్యమైన పరిస్థితి ఈ మిల్లు పైన తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మేడం మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు,ఎమ్మెల్సీ సందర్శించి విజిలెన్స్ ఆఫీసర్స్ కి శోకజ్ నోటీసులు పంపించగలరని రైతులు భార్య భర్తలు వచ్చి మిల్లు దగ్గరనా ధర్నా చేసే పరిస్థితి వచ్చింది వారిని బ్రతకములవాడి కాలపైన పడిన పత్తిని దిగుమతి చేసుకోకపోవడం వలన రైతుల గోసలు పట్టించుకునే నాధుడు లేడు అంటూ పెట్రోలు పోసుకొని చనిపోతా అంటూ ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు...అందులో ఉన్న పత్తి దిగుమతి చేసుకునే పరిసర స్లాట్ బుక్ అయి వచ్చిన తర్వాతికి. వారు తిరిగి వెళ్లిపొమ్మని చెప్పే దౌర్భాగ్యమైన పరిస్థితి..మంజిత్ మిల్లు స్టాఫ్స్ రైతులను బెదిరించుకుంటూ కూడా మా ఇష్టం ఏ అధికారికి చెప్పుకున్న మాకు భయం లేదు అంటూ రైతులని హరిగోశలు పెడుతున్న మిల్లు ఈరోజు రోడ్డుపైన బఠాయించి మా బాధ గవర్నమెంట్ ఆఫీసర్లు ఎమ్మెల్యేలు కానీ ఎంపీలు కానీ మా బాధ ఎవరికి చెప్పుకోవాలి సారు అంటూ రైతులు,కన్నీరు మంనీరు అవుతున్నారు..వెంటనే తక్షణమే ప్రభుత్వము మంజిత్ మిల్లుపైన షోకాస్ నోటీసులు లేకుంటే రైతుల బాధలు పట్టించుకునే నాధుడు లేడని మరోసారి రైతు దీక్షలు రైతు



ధర్నాలు చేస్తామంటూ మండల మండలానికి అక్కడ ఉన్న రైతులు వాపోతున్నారు...అక్కడ సరిగా త్రాగడానిక నీళ్లుకూడా లేని పరిస్థితి నీళ్లు స్త్రీలకు కనీస వసతులు కూడా లేని మిల్లు కానీ రైతుల పత్తిని బిజినెస్ చేసుకుంటూ రైతులనే రౌడీల వలె బెదిరిస్తున్న తీరు. ఈ మిల్లు లోఉన్నది అని రైతులు ప్రతి రోజు కష్టనష్టాలతోనే పత్తి



దిగుమతి చేసుకోవడం కోసం వారి కాలపైన పడిన వెయిటింగ్ చేపించి నైట 12 గంటలకు కాల్ చేసుకునే పరిస్థితి ఉన్నది..

## కేటీఆర్ మేకపోతు గాంభీర్యం మానుకోవాలి....




ప్రభుత్వ విప్ బీర్ల సూచన....

**ఆలేరు డిసెంబర్ 19.(అఖండభూమి న్యూస్):** గత శాసనసభ, పార్లమెంట్, ఉప ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘోరపరాజయం ఆ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ విజయోత్సవ ర్యాలీల పేరుతో సన్మానాలు చేస్తూ, జిల్లాలు పర్యటించడం ఆయన మేకపోతు గాంబిర్యానికి నిదర్శనమని ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం నాడు హైదరాబాదులోని కాంగ్రెస్ పార్టీ శాసనసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ ను చూస్తే జాలేస్తుందని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోయిన ఆయన విజయోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాల పేరుతో జిల్లాల పర్యటనలకు వెళ్లడం చూస్తే నవ్వు వస్తుందన్నారు. అసమర్థుడి జీవ యాత్ర లాగా కేటీఆర్ టూర్లున్నాయని చలోక్తులు విసిరారు. ఓడిపోయిన సర్పంచ్ లను ఓదార్చడం కోసం ఆయన ఓదార్పు యాత్రలు చేస్తున్నట్లుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.. కవిత దెబ్బకు కూలిపోతున్న పార్టీని కాపాడుకోవడానికి కేటీఆర్ నానా పాట్లు పడుతున్నారని అన్నారు. పార్టీ చిత్తుగా ఓడిపోయిన తర్వాత విజయోత్సవ సభలు నిర్వహిస్తున్న తీరు చూస్తుంటే కేటీఆర్ మానసిక స్థితిపై అనుమానం వస్తుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 12703 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ 8,335 సర్పంచ్ లను గెలుచుకోగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిపి 4,221 సర్పంచ్ లు గెలుచుకున్నారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ కి 66 శాతం సీట్లు వచ్చాయని తెలిపారు. కేటీఆర్ విజయోవత్సవ సభ నిర్వహించిన యాదాద్రి జిల్లాలో మొత్తం 480 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 290 చోట్ల విజయం సాధించారని అన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్ లు 165, బీజేపీ 13 మంది గెలిచారని తెలిపారు. దాదాపు గా 60 శాతం సీట్లు కాంగ్రెస్ పార్టీ సాధించిందని వివరించారు. కేటీఆర్ ఎందుకు విజయోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించినట్లు అని ప్రశ్నించారు. అక్కడో, ఇక్కడ గెలిచిన సర్పంచ్ లను కాపాడుకోవడం కోసం కేటీఆర్ తాపత్రయ పడుతున్నాడని అనుమానం వ్యక్తం చేశారు. గ్రామాల్లో స్థానిక సమీకరణాల వల్ల కొన్ని చోట్ల బీఆర్ఎస్ వాళ్లను ప్రజలు గెలిపించారని ఉన్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్ నిద్ర, కేటీఆర్ గెస్ట్ హౌస్ పాలిటిక్స్ చూసిన తర్వాత ఆ సర్పంచ్ లు కూడా బీఆర్ఎస్ లో మిగలరని జోష్యం చెప్పారు. కేటీఆర్ హడావుడి సభలు నిర్వహించి వాళ్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాడని అన్నారు. దౌర్జన్యం చేసి గెలిచారని కాంగ్రెస్ పైన కేటీఆర్ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని ఆరోపించారు. పోలీసులతో కలిసి బెదిరించారని అనవసరమైన ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు దిగి దౌర్జన్యాలు చేస్తే, బీఆర్ఎస్ నుంచి సర్పంచ్ లు ఎలా గెలిచారని ప్రశ్నించారు. మేం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచ్ లు గెలిచే వార అని ప్రశ్నించారు. పదేళ్లలో ప్రతిపక్షాల తరుపున గెలిచిన ఏ ఒక్కరిని పార్టీలో ఉండనివ్వకుండా ప్రలోభాలు పెట్టి, బెదిరించి బీఆర్ఎస్ లో చేర్చుకున్నారని ఆరోపించారు. 2019 లో జరిగిన సర్పంచ్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఎన్నో అరాచకాలు చేసిందని గుర్తు చేశారు. అయిన అప్పుడు మా కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురొడ్డి నిలబడ్డారని చెప్పారు. అధికారం పోయాక కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని అన్నారు. సర్పంచ్ ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా జరిగాయని చెప్పారు. చిన్న చిన్న ఘటనలు తప్పితే ఎక్కడా ఒక పెద్ద ఘర్షణ జరగలేదని తెలిపారు. కేటీఆర్ మాత్రం నోటికొచ్చిన ఆరోపణలు చేసి శునకానందం పొందుతున్నాడని ఆరోపించారు. యాదాద్రి జిల్లాలో అంత అభివృద్ధి చేస్తే ఆలేరు, మునుగోడు, భువనగిరి లో ఎందుకు బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుగా జనం ఓడించారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ పిచ్చి మాటలు వినడానికి తెలంగాణ ప్రజలు తెలివి తక్కువ వాళ్లు కాదని అన్నారు. కేటీఆర్ నువ్వెన్ని ప్రయత్నాలు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఇక మిగలదని జోష్యం చెప్పారు. నీ పార్టీ పని ఖతమని అన్నారు. బీఆర్ఎస్ పడవకు కవిత పెద్ద బొక్క పెట్టిందని చలోక్తులు విసిరారు. అది నడి సముద్రంలో మునిగిపోయే నావ లాంటిదని చెప్పారు. జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని కేటీఆర్ కాకమ్మ కబుర్లు చెపుతున్నాడని అన్నారు. అప్పటి వరకు పార్టీ లో నీ పోస్టు ఉంటుందో, ఊడుతుందో చూసుకోవాలని సలహా ఇచ్చారు. కవిత ఒక వైపు, హరీష్ రావు మరో వైపు నీ పార్టీకి గుండు కొట్టే పనిలో ఉన్నారని సూచించారు. ముందు పార్టీని కాపాడుకో, ఆ తర్వాత నువ్వు మిగిలితే చూద్దాం అని అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ దే విజయం అనిజోస్యం చెప్పారు. అసెంబ్లీలో గెలిచాం, పార్లమెంటులో బీఆర్ఎస్ ను జీరో చేశాం అని అన్నారు. కంటోన్మెంట్ లో మూడో స్థానానికి చేర్చమని తెలిపారు. జూబ్లీహిల్స్ లో 25 వేల మెజార్టీతో గెలిచామని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చేస్తామని చెప్పి, నిరూపించామని చెప్పారు. భవిష్యత్తులో ఎప్పుడైన సవాల్ చేసి, కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని జోష్యం చెప్పారు....

## కుక్కలను పెంచుతూ భయబ్రాంతులకు గురి చేసే ఆమెపై చర్యలు తీసుకోరా!



**భద్రాచలం, డిసెంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా భద్రాచలం పట్టణంలోని అశోక్ నగర్ కాలనీ గీతాంజలి హోటల్ పక్క సందులో సాయి లక్ష్మి అనే గృహిణి 15 నుంచి 20 వీధి కుక్కలకి పెంచుకోవడం జరుగుతుంది.ఈ క్రమంలో ఆ కుక్కలు వీధిలో జనాల మీద ఎగబడ్డం, కరుస్తూ దాడి చేయడం జరుగుతూవుంది.చుట్టుపక్కల వారు ఎంత చెప్పినా వినకుండా ఆమె వాటిని రోడ్డు మీదకి వదిలేస్తూ ఉండడంతో ఇటీవల కాలంలో పక్కనే ఉన్న చిన్న పిల్లవాడు ఆడుకుంటూ ఉండగా కుక్కలు పిల్లవాడి పై దాడి చేయడం జరిగింది.ఈ ఘటనపై ఆమని అడుగుగా బూతులు తిట్టడం కుక్కల్ని మనుషుల మీదకి ఎగేయడంతో చుట్టుపక్కల వారు భయబ్రాంతులకు గురి అవుతున్నారు.ఇదే వీధిలో ఎంపిడిఓ ఆఫీస్ ప్రాంగణంలో పార్కు ఉండడంతో పిల్లలు అధిక సంఖ్యలో ఈ సందులో నుంచి వెళ్ళటం కూడా చాలా భయాందోళన కలిగిస్తుంది అని తల్లిదండ్రులు చెబుతున్నారు. రోడ్డుమీద తిరిగేవాళ్లు ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ విషయమై పంచాయతీ వారు స్పందించవలసిందిగా కోరుతున్నారు.అదేవిధంగా పోలీసు వారు కూడా ఈమెపై చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల వారు కోరుతున్నారు.

## ఉప సర్పంచ్ కవిత రాజును సన్మానించిన కేటీఆర్



**రాజపేట డిసెంబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని మల్ల గూడెం గ్రామ ఉపసర్పంచ్ గా బిఆర్ఎస్ మద్దతుతో విజయం సాధించిన రెడ్డబోయిన కవిత రాజును బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం నాడు జిల్లా కేంద్రంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సన్మానించి, మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, పైళ్ళ శేఖర్ రెడ్డి, ముల్లగూడెం గ్రామ సర్పంచ్ జల్లేపల్లి బాలరాజు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు షర్టు తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు....